పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 173 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 24-9-2026 పేజీలు 15 వేల 5/-

# 3 డీఏలకు ఓకే

**సంక్రాంతికి మూడో డీఏ చెల్లింపు**
**మార్చి నాటికి 10 వేల కోట్ల బకాయిల క్లియర్**
**పీఆర్సీ నివేదిక 15 రోజుల్లో.. అమలుపై ఆలోచన**
**సీపీఎస్ రద్దుపై అధికారులతో కమిటీ**
**ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం ప్రతిపాదనలు**
**సానుకూలంగా స్పందించిన ఉద్యోగ సంఘాలు!**
**నేడు తలపెట్టిన జేఏసీ అత్యవసర సమావేశం రద్దు**




**హైదరాబాద్, సెప్టెంబరు 23 మీడియా టుడే**
ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు కొలిక్కివచ్చాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో బుధవారం జరిపిన చర్చల్లో కొన్ని అంశాలపై స్పష్టత వచ్చింది. పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాల్లో (డీఏ) మూడింటిని విడుదల చేస్తామని చెప్పగా.. అందుకు ఉద్యోగ సంఘాలు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఇందులో రెండు డీఏలను వెంటనే విడుదల చేయడంతోపాటు మూడో డీఏను వచ్చే సంక్రాంతికి విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పినట్లు సమాచారం. దీంతోపాటు ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పాత బకాయిలు రూ.10 వేల కోట్లను వచ్చే ఏడాది మార్చి నాటికి క్లియర్ చేస్తామని చెప్పినట్లు తెలిసింది. ఇక వేతన సవరణ (పీఆర్సీ) నివేదికను 15 రోజుల్లోగా తెప్పించి.. అమలుపై ఆలోచన చేస్తామని ప్రభుత్వం పేర్కొన్నట్లు సమాచారం. ఉద్యోగుల మరో ప్రధాన డిమాండ్ అయిన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విషయంలో త్వరలోనే అధికారులతో కమిటీ వేస్తామని సర్కారు చెప్పినట్లు తెలిసింది. దీంతో గురువారం తలపెట్టిన అత్యవసర సమావేశాన్ని ఉద్యోగ సంఘాల జేఏసీ విరమించుకుంది. నాలుగు రోజులుగా జరుగుతున్న చర్చలకు కొనసాగింపుగా బుధవారం తొలుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలు కొలిక్కి రాకపోవడంతో.. సాయంత్రం మరోసారి చర్చలకు రావాలంటూ ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం కబురు పెట్టింది. ఎంసీహెచ్ఆర్డీ కేంద్రంగా రాత్రి 9 గంటల తరువాత ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపింది. ఈ చర్చలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగుల డిమాండ్లపై సుధీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. అంతకుముందు.. ఉద్యోగులు అడుగుతున్న నాలుగు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బుధవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్‌రావు తెలిపారు. తమ డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ చేపట్టేందుకు గురువారం జేఏసీ విస్తృతత స్థాయి సమావేశం నిర్వహిస్తుందని ఒక ప్రకటనలో వారు పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి , కార్యదర్శి వొడ్నాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. ప్రాధాన్య క్రమంలో సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల సంక్షేమం కోసం కూడా చర్యలు చేపట్టాలని కోరారు. బుధవారం సీఎసతో జరిగిన సమావేశంలో పాల్గొని ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో గత 20 ఏళ్లుగా పని చేస్తున్న 632 మంది కంప్యూటర్ ఆపరేటర్లను తీసుకోవాలని, అద్దె వాహనాల చార్జీలు క్రమం తప్పకుండా చెల్లించాలని, అద్దె వాహనాల చార్జీలు రూ.75 వేలకు పెంచాలని, గ్రాట్యుటీ రూ.20 లక్షలకు పెంచాలని, నగర ప్రాంతాల్లో హెచ్ఆర్ఏ 35 శాతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులను ప్రాధా న్యం క్రమంలో మూడు నెలల్లో చెల్లించాలని, తహసీల్దార్లు, ఇతర అధికారులకు ఆరు నెలలుగా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణం విడుదల చేయడంతోపాటు 69 ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను అమలు చేయాలని కోరామన్నారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి తన చుట్టూ ఉన్న భజన చేసే నాయకుల మాటలు విని ఉద్యోగులకు దూరం కావద్దని గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు.

## నేడు, రేపు భారీ వర్షాలు

**ఐదు జిల్లాలకు రెడ్, 8 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..**
**బుధవారం పలు జిల్లాల్లో మోస్తరు వానలు**
**ఈదురు గాలుల బీభత్సం.. పిడుగుపాటుకు ముగ్గురు మహిళా కూలీల మృతి**



**హైదరాబాద్, సెప్టెంబరు 23 మీడియా టుడే**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్నిప్రాంతాల్లో ముసురు కమ్ముకోగా, మరికొన్ని చోట్ల భారీ వర్షాలు పడ్డాయి. గురు, శుక్రవారాల్లో కూడా కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 8 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గురువారం అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు యెల్లో అలర్ట్ ఇచ్చింది. శుక్రవారం కూడా పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, యెల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు రాష్ట్రంలో 128 మండలాలు మినహా మిగిలిన అన్ని చోట్లా తేలికపాటి నుంచి మోస్తరు, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**రోజంతా ముసురు.. సాయంత్రం గాలిదుమారం**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం ఒక మోస్తరు వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో ఉదయం 8-30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 1.21 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కల్లూరులో 6.28 సెం.మీ వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ బుధవారం ఉదయం నుంచి ముసురు కురిసింది. వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో బుధవారం సాయంత్రం గాలిదుమారం బీభత్సం సృష్టించింది. ఈదురు గాలికి పలు ఇళ్లపై రేకులతోపాటు ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు హోర్డింగులు ఎగిరిపోయాయి. బడ్డీ దుకాణాలు ధ్వంసమయ్యాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వర కు ముసురు కురిసింది. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగులలో అత్యధికంగా 40.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో 38.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## బీడీఎల్‌తో రక్షణ శాఖ భారీ డీల్

**రూ.810.79 కోట్ల విలువైన 160 శాటిలైట్ స్మార్ట్ యాంటీ ఎయిర్‌ఫీల్డ్ ఆయుధాల కొనుగోలు ఒప్పందం**



**న్యూఢిల్లీ/అల్వాల్, సెప్టెంబరు 23: మీడియా టుడే**
ఆకాశం నుంచి భూమిపై ఉన్న లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగల శాటిలైట్ స్మార్ట్ యాంటీ ఎయిర్‌ఫీల్డ్ ఆయుధాల కొనుగోలు కోసం రక్షణ శాఖ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)తో బుధవారం ఒప్పందం కుదుర్చుకుంది. రూ.810.79కోట్ల విలువైన ఈ ఒప్పందం ప్రకారం 2027-29 మధ్య వాయుసేనకు బీడీఎల్ 160 ఎస్ఏటీఏఎస్ఏఏడబ్ల్యు ప్రిసిషన్ గైడెడ్ గ్లైడ్ బాంబులను సరఫరా చేస్తుంది. వీటిని వాయుసేనలోని జాగ్వార్, హాక్, ఎస్‌యూ-30 ఎంకేఐ యుద్ధ విమానాలకు అమర్చుతారు. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ బాంబులను డీఆర్‌డీవో తయారు చేయగా, బీడీఎల్ ఉత్పత్తి చేస్తోంది. ఇవి భూమిపై ఉన్న శత్రు స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో నాశనం చేయగలవు. వీటిని 90 నుంచి 100 కిలోమీటర్ల దూరం నుంచే ప్రయోగించే అవకాశం ఉండటంతో శత్రుదేశాల రాడార్లకు మన విమానాలు చిక్కకుండానే దాడి చేయగలవు.

# సాగుకు ఆరు గంటల కరెంటే!

**విద్యుత్తు కోతలకు నిరసనగా రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు**
**కాంగ్రెస్ పాలనలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తం**
**‘సర్’పై ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు**
**ఈసీ పనితీరుపై అనుమానాలు కలిగిస్తున్నాయి: కేటీఆర్**



**హైదరాబాద్, సెప్టెంబరు 23 మీడియా టుడే**
రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రస్తుత విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యమే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తును ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాగుకు ఆరు గంటలకు మించి కరెంట్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. సాగుకు కరెంట్ ఇవ్వనందుకు సబ్‌స్టేషన్ల వద్ద రైతుల ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియాలో ‘80 ట్రెండ్’ నడుస్తున్న ఈ సమయంలో రాష్ట్రంలో 1980ల నాటి విద్యుత్తు పరిస్థితులు తిరిగొచ్చాయని పేర్కొన్నారు. విద్యుత్తు సంక్షోభానికి ఎల్‌నినో ప్రభావం కారణం కాదని చెబుతూ ‘ఇది ఎల్‌నినో కాదు.. ఎల్ కాంగ్రో’ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న సమయంలో థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో బొగ్గు కొరతతో ఉత్పత్తి పడిపోతోందని, జల విద్యుత్తు కేంద్రాలు కూడా నీటి లభ్యత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యుత్తు వ్యవస్థపై తాము చేస్తున్న ఆరోపణలకు క్షేత్ర స్థాయిలో ఆధారాలను సేకరించేందుకు గురువారం పార్టీ తరఫున ఆరు బృందాలను పంపుతున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఈ బృందాలు రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శిస్తాయని వెల్లడించారు. 4,000 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో సుమారు 400 మెగావాట్లే ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 270 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్ నిలిచిపోయిందన్నారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ 1,200 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉండగా.. సుమారు 544 మెగావాట్ల స్థాయిలోనే ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. విద్యుత్తు సంక్షోభానికి ప్రధాన కారణాల్లో సింగరేణి బొగ్గు సరఫరా వ్యవస్థ కూడా ఒకటని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కోకు నాణ్యమైన బొగ్గును అందించాల్సిన సింగరేణి.. తక్కువ నాణ్యత కలిగిన జి-13, జి-14 గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తున్నదని అన్నారు. నాసిరకం బొగ్గు వినియోగంతో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం తగ్గడంతో రూ.2,900 కోట్ల ప్రజాధనం నష్టపోయిందని పేర్కొన్నారు. కాగా ‘ప్రత్యేక ఓటర్ల సవరణ(సర్)’ ప్రక్రియ నేపథ్యంలో ఎన్నికల సంఘం పనితీరుపై ఇప్పుడు తీవ్రమైన విశ్వాస సంక్షోభం నెలకొందని కేటీఆర్ ఆరోపించారు. సర్ ప్రక్రియపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలు అనేక ప్రశ్నలు, అనుమానాలను రేకెత్తిస్తున్నాయన్నారు. దీన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి నిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## ఒక జట్టు కెప్టెనే అంపైర్‌ను ఎంపిక చేసుకున్నట్లుంది!

**ప్యానెల్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్య**
**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: మీడియా టుడే**



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీలు) నియామక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తప్పిస్తూ కేంద్రం తెచ్చిన చట్టంపై విచారణ సందర్భంగా.. జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి పిటిషన్లను నివేదించాలన్న కేంద్రం వాదనను జస్టిస్ దత్తా అంగీకరించలేదు. జస్టిస్ దత్తా అభిప్రాయాలతో జస్టిస్ సతీష్ చంద్ర శర్మ విభేధించారు. భిన్నాభిప్రాయాల నేపథ్యంలో సముచిత నిర్ణయం కోసం ఈ అంశాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముందుంచాలని ధర్మాసనం నిర్ణయించింది. అలాగే, ఇలాంటి కీలకమైన రాజ్యాంగపరమైన అంశాలపై విచారించడానికి ఐదుగురు సభ్యులతో ఒక శాశ్వత రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటును పరిశీలించాలని సీజేఐని కోరింది. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. “ఒక క్రికెట్ మ్యాచ్‌లో ఒక జట్టు కెప్టెనే అంపైర్‌ను ఎంపిక చేశాడని అనుకుందాం. ఆ అంపైర్ తీసుకున్న నిర్ణయాలన్నీ సరైనవే అయినప్పటికీ.. చివరికి అతన్ని ఎంపిక చేసిన జట్టే గెలిస్తే, అంపైర్‌పై అనుమానం రాదా”అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియపై సుప్రీంకోర్టు 2023 మార్చి 2న చరిత్రాత్మక తీర్పునిచ్చింది. ప్రధాని, లోక్‌సభలో విపక్ష నేత, సీజేఐతో కూడిన కమిటీ సిఫారసుల ఆధారంగానే సీఈసీ, ఈసీల నియామకంపై రాష్ట్రపతి నిర్ణయంతీసుకోవాలని ఆదేశించింది. అయితే, సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా అదే ఏడాది డిసెంబరులో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. చీఫ్ జస్టిస్ ను ప్యానెల్ నుంచి తప్పించింది. ఈ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ బెంచ్ ఐదు రోజులపాటు విచారణ చేపట్టింది. “కమిటీలో మూడో సభ్యుడిగా ఉండే మంత్రి ప్రధాని అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తారే కానీ, స్వతంత్రంగా వ్యవహరించలేరు”అని జస్టిస్ దత్తా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో.. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమిస్తారనే వాదనను తోసిపుచ్చారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమ పేరు!

**ఆదిలాబాద్ విమానాశ్రయానికి కొమురం భీం..**
**పేర్లను దాదాపు ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**క్యాబినెట్‌కు ఫైల్.. కేంద్రానికి లేఖ తర్వాత గెజిట్**
**ఇవి ఏఏఐ డిజైన్లా? ఏఐ చేసిన డిజైన్లా?**
**ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం రేవంత్ ఆగ్రహం**



**హైదరాబాద్, సెప్టెంబరు 23 మీడియా టుడే**
వరంగల్ జిల్లా మామునూరు, ఆదిలాబాద్ జిల్లాలోని విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లను ఖరారు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమ, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కొమురంభీం పేర్లను దాదాపు ఖరారు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. రెండు పేర్లు కొలిక్కిరావడంతో సంబంధిత ఫైలును క్యాబినెట్ ముందుకు తీసుకెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టారు. క్యాబినెట్‌లో ఈ పేర్లకు ఆమోదం లభించగానే.. ఈ విషయాన్ని తెలుపుతూ అవే పేర్లను ఖరారు చేయాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా లేఖ రాయనుంది. అక్కడి నుంచి కూడా ఆమోదం రాగానే రెండు ఎయిర్‌పోర్టుల పేర్లతో గెజిట్ విడుదల చేయనున్నట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. మంగళవారం వరంగల్, ఆదిలాబాద్, ఎయిర్‌పోర్టులపై నిర్వహించిన సమీక్షలోనే ఈ పేర్లు దాదాపు ఖరారయ్యాయని, ఈ పేర్లపైనా కొద్దిసేపు చర్చ జరిగిందని సమాచారం. ఏపీలో ఇటీవల ప్రారంభించిన బోగాపురం ఎయిర్‌పోర్టు అల్లూరి సీతారామరాజు పేరు, ఒర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేర్లు పెట్టిన అంశం కూడా చర్చకు వచ్చింది. అదే తరహాలో తెలంగాణకు వచ్చే విదేశీయులకు, ఇతర దేశాల ప్రతినిధులకు కూడా తెలంగాణ చరిత్ర, ఆ పేర్లు కలిగిన వారు చేసిన కృషి, పోరాట పటిమ తెలియాలంటే వారి పేర్లే సరైనవన్న అభిప్రాయం వ్యక్తమైందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే రాణి రుద్రమ, కొమురంభీం పేర్లు దాదాపు ఖరారయ్యాయని సమాచారం. అయితే మామునూరు ఎయిర్‌పోర్టు విషయంలో సమ్మక్క-సారలమ్మ పేరు కూడా పరిశీలనలో ఉందని దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టతవచ్చే అవకాశం ఉందని కూడా అధికారికవర్గాలు పేర్కొంటున్నాయి.

**ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం ఆగ్రహం**
ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టులపై సమీక్ష సందర్భంగా చూపించిన రెండు డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా “ఇవి ఏఏఐ (ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా) డిజైన్లా.! లేక ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)తో చేసిన డిజైన్లా.!!” అని సంబంధిత వ్యక్తులను సీఎం ప్రశ్నించినట్టు సమాచారం. రెండు ఎయిర్‌పోర్టుల డిజైన్లు అద్భుతంగా ఉండాలని, తెలంగాణ చరిత్ర ఉట్టిపడేలా ఆకృతులు ఉండాలని సూచించినట్టు తెలిసింది. అలాగే విమానాశ్రయాల నిర్మాణం కోసం మళ్లించే నీటి కుంటలు, చిన్న కాలువలను నేరుగా మళ్లించకుండా.. ఎయిర్‌పోర్టులకు దగ్గర్లో కుంటలు, చెరువులను ఏర్పాటుచేసి, అక్కడి నుంచి అందులోని నీటిని పంపించేలా ఏర్పాటుచేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని కూడా సీఎం సూచించారని సమాచారం. సమీక్షలో సీఎం చేసిన పలు సూచనల మేరకు డిజైన్లు, ఇతరత్రా అంశాల్లో పలు మార్పులు చోటుచేసుకోనున్నాయి. అధికారులు మరోసారి డిజైన్లను సీఎంకు సమర్పించనున్నారు.

# "నషా ముక్త భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ ఈగల్ ఫోర్స్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

**నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ాూచీఖీ 3వ జాతీయ సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్**

**శాండిల్య అత్యుత్తమ అవార్డును అందుకోవడం అభినందనీయం - సీఎం రేవంత్ రెడ్డి**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 23:** మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ ఈగల్ ఫోర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ఈగల్ ఫోర్స్ సాధించిన జాతీయ స్థాయి గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ాూచీఖీ 3వ జాతీయ సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఏజూా+ాజుబిజుూాచీ+ూచీూ డైరెక్టర్ సందీప్ శాండిల్య అత్యుత్తమ అవార్డును అందుకోవడం రాష్ట్ర పోలీసు శాఖకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ు+ూచీదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు విభాగమే జూా+ాజు ఖీ=జజు ువశ్రీఖఅస్త్రుఖు ఈగల్ ఫోర్స్ తెలంగాణ. మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న సమర్థవంతమైన విధానాలకు ఈ జాతీయ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అరికట్టడం కేవలం పోలీసు వ్యవస్థ బాధ్యత మాత్రమే కాదని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి కుటుంబం, ప్రతి పాఠశాల, ప్రతి సంస్థ, ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. యువతే రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తు అని పేర్కొంటూ, మాదకద్రవ్యాల ప్రభావం నుంచి యువతను రక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ విక్రయం, వినియోగంపై సమాచారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. "నషా ముక్త భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తెలంగాణ నుంచి బలమైన అడుగు పడాలి. 2029 డిసెంబర్ నాటికి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించే దిశగా ఈగల్ ఫోర్స్ మరింత దృఢ సంకల్పంతో పనిచేయాలి" అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. మాదకద్రవ్యాలపై పోరాటాన్ని మరింత విస్తృతం చేస్తూ, యువతను చైతన్యపరచడం, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం మోపడం, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం ద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# జిల్లెలగూడలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**గణనాథుని సేవలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 23 న్యూస్**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జిల్లెలగూడ డివిజన్‌లో గణనాథుని వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న చల్లా నర్సింహారెడ్డి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లెలగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సిద్ధల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధలతో జరిగిన



ఈ అన్నదాన కార్యక్రమం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అంబేద్కర్ నగర్‌లో ఘనంగా గణనాథుని పూజా కార్యక్రమం

**గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 23 న్యూస్**

సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ గణేష్ టెంపుల్‌లో గణేష్ ఉత్సవాల సందర్భంగా గణనాథుని పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు లోడి నరసింహ గౌడ్, కదారి యాదయ్య యాదవ్ ఆహ్వానం మేరకు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ ఉత్సవాలు కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక, సామాజిక వేడుకలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో సియోస్ హెల్త్ వారి కొత్త గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అండ్

# టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు


**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 23:** బయోఫార్మా, వ్యాక్సిన్‌లు, పరిశోధన మరియు తయారీ రంగాలలో బలమైన పునాదితో, దశాబ్దాలుగా హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ప్రస్థానం మొదలైంది అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇప్పుడు ఈ వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న తీరు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్త కంపెనీలు అధునాతన ఆర్ అండ్ డి, క్లినికల్ డెవలప్‌మెంట్, డేటా, ఏఐ మరియు టెక్నాలజీ సామర్థ్యాలను నగరానికి తీసుకురావడాన్ని మనం చూస్తున్నాము అని అన్నారు. ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును నిర్మించడానికి లైఫ్ సైన్సెస్, ఏఐ, డేటా, ఇంజనీరింగ్ మరియు అధునాతన టెక్నాలజీని ఒకచోట చేర్చడమే తదుపరి అధ్యాయం. ాాఎఅవశీం ఎముఖశ్రీస్త్ర వారి కొత్త 137,000 చదరపు అడుగుల కేంద్రం, ఆసియాలోనే అతిపెద్దదిగా మరియు ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్దదిగా, ఈ పరిణామానికి ఒక బలమైన ఉదాహరణ. సియోస్ హెల్త్ ాాఎఅవశీం ఎముఖశ్రీస్త్ర అమెరికాకు చెందిన ప్రముఖ బయోఫార్మాస్యూటికల్ సొల్యూషన్స్ సంస్థ. ఇది క్లినికల్ డెవలప్‌మెంట్, బయోఫార్మాస్యూటికల్ నైపుణ్యం, ఏఐ, డేటా మరియు టెక్నాలజీని ఒకచోట చేర్చుతుంది. హైదరాబాద్‌లోని బృందాలు ప్రపంచవ్యాప్త ఔషధ అభివృద్ధికి మద్దతు ఇస్తాయి అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ాాఎఅవశీం ఎముఖశ్రీస్త్ర ఈ వ్యవస్థలో చేరడంతో, ప్రపంచంలోని టాప్ ఐదు జ=ాాలలో నాలుగు ఇప్పుడు నగరంలో తమ ఉనికిని కలిగి ఉన్నాయి. ఇది గ్లోబల్ క్లినికల్ రీసెర్చ్ మరియు లైఫ్ సైన్సెస్‌లో హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ాా×-ఆధారిత లైఫ్ సైన్సెస్ కోసం హైదరాబాద్ ఒక గ్లోబల్ టెస్ట్‌బెడ్‌గా మారాలన్నది మా దార్శనికత. ఇక్కడ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తారు, పరిశోధన ప్రయోగశాల నుండి పరిశ్రమకు వేగంగా చేరుకుంటుంది, మరియు గ్లోబల్




కంపెనీలు ఇక్కడి నుండి అత్యున్నత విలువ కలిగిన సామర్థ్యాలను నిర్మించుకుంటాయి అని తెలిపారు. నేను ాాఎఅవశీం ఎముఖశ్రీస్త్ర కు హైదరాబాద్‌కు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నాను .ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు మరియు రోగుల కోసం ఈ కంపెనీ ఇక్కడ ప్రత్యేక నైపుణ్యం గల ప్రతిభను, అధునాతన సామర్థ్యాలను పెంపొందించుకోవడం కొనసాగిస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

# నంది హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు

**ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో భక్తిశ్రద్ధలతో గణనాథుని దర్శించుకున్న సామిడి గోపాల్ రెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 23 న్యూస్**

ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలోని నంది హిల్స్‌లో నంది హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యూత్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి కార్యక్రమానికి హాజరై గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. నంది హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర స్టేట్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, ప్రశాంతి హిల్స్ యూత్ డివిజన్ అధ్యక్షులు వరికుప్పల శివ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సార్ల రవి తదితరులు పాల్గొన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెన్నుపూస ఆపరేషన్‌కు రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందించిన సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 23 న్యూస్**

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వైద్య సహాయం అందిస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మహేశ్వరం గ్రామానికి చెందిన బైకని నర్సింహా వెన్నుపూసకు సంబంధించిన అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులను భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించారు. నర్సింహా గారి వెన్నుపూస ఆపరేషన్‌కు అవసరమైన వైద్య ఖర్చుల కోసం రూ. 2 లక్షల విలువైన ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం, అవసరమైన సమయంలో వైద్య సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. నర్సింహా త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. రూ. 2 లక్షల ఎల్‌ఓసీ అందడంతో నర్సింహా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం నర్సింహా ఆపరేషన్‌కు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, వార్డు సభ్యులు ఆవులకాడి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం

**అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది: ఎస్సై తేజస్విని**



**నడిగూడెం సెప్టెంబర్ 23 మీడియా టుడే:**

నడిగూడెం: మండల కేంద్రంలోని తోట బజార్‌లో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై తేజస్విని, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరుపతమ్మ సుధీర్, గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానంలో. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సై తేజస్విని మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. భక్తులు, నిర్వాహకులు సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలుగూరీ నాగరాజు, వార్డు సభ్యులు దున్న మనీషా, కాసాని శైలజ సతీష్, గుండు శ్రీనివాస్, ఎస్కే జలీల్, ఖలీల్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా రాణి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తత జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు

**పిల్లలకు తగినంత ద్రవ పదార్థాలు అందించాలి**

**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా**




హుస్నాబాద్: వర్షాకాలంలో పిల్లలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్త ఋషి సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో మార్పులు, దోమల సంఖ్య పెరగడం, పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వంటి కారణాలతో పిల్లల్లో వివిధ రకాల సీజనల్ వ్యాధులు, జ్వరాలు, జలుబు, దగ్గు, నీరసం వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలు ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు శరీర ఉష్ణోగ్రతను గమనిస్తూ, వైద్యుల సూచన మేరకు మందులు ఇవ్వాలని తెలిపారు. జ్వరం ఎక్కువగా ఉన్న సమయంలో పిల్లల శరీరాన్ని తడి గుడ్డతో తుడుస్తూ ఉష్ణోగ్రతను తగ్గించేలా చూడాలని సూచించారు. అదే సమయంలో పిల్లలకు తగినంత నీరు, ద్రవ పదార్థాలు అందిస్తూ శరీరంలో నీటి లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, దగ్గు, నీరసం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే సొంతంగా మందులు వాడకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో జ్వరం ఎక్కువగా ఉన్నా, జ్వరం తగ్గకుండా కొనసాగుతున్నా, పిల్లలు నీరసంగా కనిపించినా ఆలస్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించాలని డాక్టర్ సప్త ఋషి తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

# స్వాతంత్ర్యంరాకముందు బ్రిటిష్ వాళ్ళు కొల్లగొట్టారు

**స్వాతంత్రంవచ్చిందిరాజ్యాంగం అమల్లోఉంది?**

**ఇప్పుడేవరుకొల్లగొడుతున్నారు?**

**పన్నుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న పాలకులు**




**నేలకొండపల్లి సెప్టెంబర్ 23 మీడియా టుడే ప్రతినిధి**

నేను30రోజులు పనిచేశాజీతంఇచ్చారు .ఆదాయపుపన్నుఅన్నారు. ఇచ్చాను.ప్రొఫెషనల్ట్యాక్స్అన్నారు ,ఇచ్చానుమొబైల ్.కొనుగోలుపైపన్నుఅన్నార ుఇచ్చాను.రీఛార్జ్అన్నారుచేశారు పన్నుఇచ్చాను.డేటాపన్ను ఇచ్చా.విద్యుత్తుపన్నుఇచ్చా.ఇంటి పన్ను ఇచ్చాటీవీ బిల్లు పై పన్ను ఇచ్చానుపిల్లల ఫీజుల పై పన్నుఅన్నీఇచ్చాను .కారుకిపన్నుఅన్నారు ఇచ్చాను. పెట్రోలుపైపన్ను అన్నారుచెల్లించా. సేవ'అన్నారుపన్నుఇచ్చాను రోడ్డుపైపన్నుఅన్నారు టోల్పైపన్ను. ఆపైలైసెన్స్.మేడ్లిట్యాక్స్'వచ్చిందికిక్కురుమనకుండాఅన్నీఇచ్చాను.రెస్టారెంట్లో తిన్నాపన్నుచెల్లించా.పార్కింగ్పన్నుచెల్లించా.నీరుతీసుకున్నాపన్నుచెల్లించాఇంట్లోక సువుబయటవేసేందుకుపన్నుచెల్లించా.టాయ్లెట్.నుండివేస్ట్అవఘుస్త్రవఅన్నారుదా నికీపన్నుచెల్లించాతినేందుకనికార్డుమీదసామానులుకొనుక్కున్నాపన్ను చెల్లించారేషన్ కొనుగోలుచేశా. పన్నుచెల్లించా బట్టలు కొనుగోలుచేశాపన్నుచెల్లించా.పుస్తకాలుతీసుకున్నాపన్నుఇచ్చామరుగుదొడ్డికివెళ్లా పన్నుచెల్లించామందులుతీసుకున్నాపన్నుచెల్లించాగ్యాస్ఇచ్చారుపన్ను చెల్లించా.వందల కొద్దీ వస్తువులు తీసుకుని పన్నుకట్టి,ఫీజులు,బిల్లులు, వడ్డీలుకట్టి,ఎక్కడోఫైన్లు,లంచాలపేరుతోడబ్బులుచెల్లించి,పొరపాటున ఏ డ్రామా నో ఆడి ,ఇంతా అంతాఆదా' చేసమరీ మీకుపన్నుకట్టా. కానీఆజీతంనుండిఎన్నిసార్లుపన్నుచెల్లించాలిఎవరయినాజవాబుచెప్తారా?మేముజీ వితాంతంపనిచేసి,పన్నులుకట్టినతరువాతకూడామాకుసామాజికభద్రతలేదు.ఉచి తవైద్యసౌకర్యంలేదు,అధ్వాన్నమైనరోడ్లు.వీధి దీపాలు వెలగవు,గాలి కాలుష్యం,నీరు కాలుష్యం, పండ్లు, కూరగాయలు ఇలాఅన్నీవిషపూరితమైనవి,ఆసుపత్రులకువెళితేచికిత్సలుఅందనంతఖరీదయ్యాం ఋ,ముసలివాడినయేంతవరకు పన్ను కట్టిపన్ను మీద పన్నుకట్టిచేసిన సర్వీసులో ఆదాచేసుకునిపింఛనుతీసుకుంటేదానిమీదకూడాపన్నుఅన్నారుఅదీకడ్తున్నా.నాశ వాన్నితగలబెట్టేందుకూపన్నా అన్నారు. ప్రతిసంవత్సరం పెరిగేద్రవ్యోల్బ ణంకూడామమ్మల్ని దెబ్బతీస్తుంది. అకస్మాత్తుగా వచ్చేఖర్చులు,ప్రమాదవశాత్తుఊహించనివిపత్తులు.వాటిల్లో ప్రతిచోటాకూడామీకుపన్నులుమాకుఅప్పులు.కానీ.ఈడబ్బులన్నీఎక్కడికిపోతున్నా యిఅవినీతిలోకి,ఎన్నికల్లోకి.ఉచితాలకి,ధనవంతులసబ్సిడీల్లోకి,విజయ్మాల్యాలాం టివారుదోచుకొనిపారిపోవటానికి,ధనికులప్రకటించేమోసపూరితదివాలాలు'పూడ ్చటానికి.స్విస్.బ్యాంకుల్లోకి,నాయకులబంగ్లాలు,కార్లు,జీతాలుసౌకర్యాలకి,ఎమ్మెల్యే లనుకొనడంలోకి,మాకుకథలుచెప్పిజండూబామ్.రాయడానికిఖర్చుపెట్టారు.ఇప్పు టికైనాచెప్పండి,దొంగఎవరో.మనమంతాకూడాఈదేశస్థులమేఅయినాసరే,ఎంతక ాలం అయినా ఇలాగేజీవి తాన్నికొనసాగిస్తా ముకదా.ఇదిఓ సామాన్యుడిగాసగటుభారతీయుడుగానాఆవేదనప్రపంచవ్యాప్తంగాజి.ఎస్.టివసూ లుచేస్తున్న175 దేశాలలో 28% జిఎస్టి స్లాబ్ ఉన్నఏకైక దేశంమనదేశమే. ఇంతభయంకరంగాపన్నువసూలుచేస్తున్నప్పటికీదేశచరిత్రలోఎన్నడూలేనంత.అఎ ్పదేనికిచేసినట్లుచేస్తున్నట్లు.హెల్త్.ఇన్సూరెన్స్.మీద18%లైఫ్.ఇన్సూరెన్స్.మీద18 %మెడిసిన్.మీద12%మెడికల్.సర్వీస్మీద12%బహిష్టుసమయంలోమహిళలుఉ పయోగించుసానిటరీప్యాడ్స్.మీద12%.బట్టలమీద12%చెప్పులుమీద12%పాప్కా ర్న్.మీద18%లిపాతకారుల అమ్మకం మీద 18%లిఉద్యోగ రుసుము మీద 18 %లిపాల మీద5%లిపెరుగుమీద5%లిపన్నీర్ మీద 5%లిబంగారుక ొనుగోలు మీద 3%లిఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రిక్ మీద 28%లిమోటార్ వెహికల్స్ కార్స్ అండ్ బైక్స్ మీద28%లిస్టీల్మీద 18%లిఐరన్మీద18 %లిసిమెంట్.మీద28%లిఫ్లోరింగ్ టైల్స్ మీద 5%లివాల్ టైల్స్.మీద28%లిఇలావ్రాసుకుంటూ పోతే మొత్తం ఎన్నడూ లేనంతగా పన్నులు వసూలు చేస్తున్నారు!అయినప్పటికీ మనదేశంలోపేదరికం, ఆహారపు కొరత అప్పులుపట్టిపి డిస్తున్నాయి. ఎవరిదిలోపంపాలకులదా ప్రజలదాస ్వతంత్ర్యంరాకముందుమనదేశసంపదనుబ్రిటీష్.వాళ్ళకొల్లగొట్టారుఅనిచరిత్రలోరా సారుఇప్పుడుమనకుస్వాతంత్ర్యంవొచ్చింది.రాజ్యాంగంఅమలులోవుంది.మనదేశా న్నికొల్లగొడుతున్నదేవరు?అనేది పెద్ద ప్రశ్ననిజం నన్ను ఎప్పటినుంచో వేదిస్తున్న ప్రశ్న.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**కీర్తిశేషులు బూరుగు చంద్రయ్య జ్ఞాపకార్థం రెండు బెంచీల ఏర్పాటు**



**నల్లగొండ, సెప్టెంబర్ 22:**
వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్లగొండ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. District 104A గవర్నర్ **Vn. KCGF Golden** వీరెల్లి సతీష్ కుమార్ అధికారిక పర్యటన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. కీర్తిశేషులు బూరుగు చంద్రయ్య జ్ఞాపకార్థం, ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి (సదరం క్యాంపు) వద్ద ఒక బెంచిని, మిర్యాలగూడ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద మరో బెంచిని ఏర్పాటు చేశారు. ఈ రెండు బెంచీలను **District 104A** గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో Vn. KCGF క్యాబినెట్ సెక్రటరీ నూనె కిశోర్ కుమార్, వైస్ గవర్నర్ తాళ్లపల్లి రాము, **IPC** ఆఫీసర్లు ఎఅ. గుండా రమేష్ బాబు, ఎఅ. లకుమారపు శ్రీనివాస్, రీజినల్ చైర్మన్ **Vn. KCGF** వనమా గోపికృష్ణ, జోన్ చైర్మన్ Vn. గుబ్బా సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్లగొండ గౌరవాధ్యక్షులు **Vn. KCGF** గజవెల్లి సత్తయ్య, అధ్యక్షులు సింగిరికొండ ఎఅ. గోవర్ధన్, కార్యదర్శి ఎఅ. మురారిశెట్టి కృష్ణయ్య, కోశాధికారి Vn. గజవెల్లి యాదయ్య తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా బెంచీలను ఏర్పాటు చేయడం ద్వారా కీర్తిశేషులు బూరుగు చంద్రయ్య జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగాఆయుర్వేదవైద్య మహర్షిధన్వంతరిజయంతి

**నేలకొండపల్లి సెప్టెంబర్23 మీడియా టుడే ప్రతినిధి**
ఆయుర్వేద వైద్య పితామహుడు, మహర్షి ధన్వంతరి (11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం) జయంతిని బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ మంగళ, డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, ఆయుర్వేద గొప్పతనం, ఆహారపు అలవాట్లు ఔషధ మొక్కల వినియోగం, రోగులకు అందుతున్న సేవల గురించి వివరించారు. పురాతన కాలంలో ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన వైద్య మహర్షి ధన్వంతరి చేసిన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకృతిలో లభించే అనేక ఔషధ మొక్కలు వన మూలికల ద్వారా తయారు చేసిన మందులతో రోగులకు అద్భుతమైన సేవలు అందించారన్నారు. అనేకమంది రోగులు ప్రాణాపాయ స్థితి నుండి కోలుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో అనేక ఏళ్లపాటు సంతోషకరమైన జీవితాన్ని కొనసాగిం చారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో అందుతున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం హోమియో డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు



నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్ మంకెనపల్లి క్రాంతి కిరణ్, ప్రియాంక, ఫార్మసిస్ట్ మాన్ సింగ్, దేవయ్య, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ అయోధ్య నగర్‌లో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

**భక్తిశ్రద్ధల మధ్య గణనాథుని ఊరేగింపు.. యువత, మహిళలు, చిన్నారుల సందడి**

**యువ విజ్ఞాన హరత్ టీం ఆధ్వర్యంలో వైభవంగా వినాయక ఉత్సవాలు**

**రూ.1 లక్షకు గణనాథుని లడ్డూ వేలం.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కార్యక్రమం**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), సెప్టెంబర్ 23 అవషం:**
న్యూ అయోధ్య నగర్ రోడ్ నంబర్--06లో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువ విజ్ఞాన హరత్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం గణనాథుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించడంతో న్యూ అయోధ్య నగర్ మొత్తం భక్తి సందడితో మార్మోగింది.ఉదయం నుంచే గణనాథుని మండపం వద్ద భక్తుల సందడి నెలకొంది. ప్రత్యేకంగా అలంకరించిన గణనాథుని విగ్రహానికి వేద మంత్రోచ్చారణలు, భక్తి గీతాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుని ఆశీస్సులతో తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు.డప్పుల మోత.. భక్తి గీతాలు.. యువత ఉత్సాహంగణనాథుని శోభాయాత్ర ప్రారంభమైన వెంటనే న్యూ అయోధ్య నగర్ రోడ్ నంబర్--06లో పండుగ వాతావరణం నెలకొంది. డప్పుల మోతలు, భక్తి గీతాలు, గణనాథుని నామస్మరణలు, యువత నృత్యాలతో పరిసర ప్రాంతం సందడిగా మారింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రను ముందుకు తీసుకెళ్లారు."గణపతి బప్పా మోరియా" అంటూ భక్తులు నినాదాలు చేయడంతో కాలనీ వీధులు మార్మోగాయి. మహిళలు, చిన్నారులు సైతం శోభాయాత్రలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. పలువురు భక్తులు మార్గమధ్యంలో గణనాథునికి హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.రూ.1 లక్షకు గణనాథుని లడ్డూ వేలంవినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ వేలంలో కాలనీ వాసులు, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం ప్రక్రియ ఆసక్తికరంగా సాగగా చివరకు గణనాథుని లడ్డూ రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలకు) వేలం పలికింది.లడ్డూ వేలం రూ.1 లక్షకు చేరుకోవడంతో నిర్వాహకులు, కాలనీ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గణనాథుని లడ్డూను దక్కించుకున్న వారికి స్వామివారి అనుగ్రహం కలగాలని, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని పలువురు భక్తులు ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాల్లో లడ్డూ వేలం సంప్రదాయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, గణనాథుని ప్రసాదంగా భావించి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వేలంలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో కొనసాగిన శోభాయాత్రప్రత్యేకంగా అలంకరించిన గణనాథుని విగ్రహాన్ని శోభా యాత్రలో ఊరేగించారు. యువత డప్పుల మోతలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, భక్తులు గణనాథుని నామస్మరణ చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ, చిన్నారులు ఉత్సాహంగా స్వామివారిని దర్శించుకుంటూ ముందుకు సాగారు.శోభాయాత్ర సాగిన మార్గంలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరి గణనాథునికి పూజలు నిర్వహించారు. దీంతో న్యూ అయోధ్య నగర్‌లో ఎటు చూసినా గణనాథుని నామస్మరణలు, భక్తి గీతాలు, డప్పుల మోతలే వినిపించాయి.కాలనీ ప్రజల ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలుయువ విజ్ఞాన హరత్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు కాలనీ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. ఉత్సవాల నిర్వహణలో యువతతో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, చిన్నారులు కూడా భాగస్వాములయ్యారు. అందరూ సమష్టిగా పనిచేయడంతో కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి.గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని కాలనీ వాసులు తెలిపారు.నిర్వాహకుల ప్రత్యేక ఏర్పాట్లుశోభాయాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా సాగేందుకు యువ విజ్ఞాన హరత్ టీం సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కాలనీ ప్రజలు కూడా నిర్వాహకులకు పూర్తిస్థాయిలో సహకరించారు.ఈ సందర్భంగా యువ విజ్ఞాన హరత్ టీం సభ్యులు, కాలనీ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఉత్సవాలను విజయవంతం చేశారు.న్యూ అయోధ్య నగర్ రోడ్ నంబర్--06లో జరిగిన గణనాథుని శోభాయాత్ర భక్తుల సందడి, డప్పుల మోతలు, భక్తి గీతాలు, యువత ఉత్సాహం మధ్య ఘనంగా కొనసాగింది. ముఖ్యంగా రూ.1 లక్షకు లడ్డూ వేలం పలకడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో న్యూ అయోధ్య నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని యువ విజ్ఞాన హరత్ టీం సభ్యులు ఆకాంక్షించారు.

# రాజారాంపేట"వినాయకుడి లడ్డు పాట 80000

**లడ్డు పాట కైవసం చేసుకున్న కంటు రామయ్య మనవళ్ళు**

**నేలకొండపల్లిసెప్టెంబర్ 23 మీడియాటుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని రాజారాంపేట గ్రామపంచాయతీలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద బుధవారం ప్రతిష్టాత్మకంగా లడ్డుపాట నిర్వహించారు. ఈ లడ్డు పాటలో గ్రామానికి చెందిన కంటూ రామయ్య మనవళ్లు గోనెల ఉపేందర్ కంటు గోపి గోనెల వెంకటేశ్వర్లు కంటూ వీరస్వామి గణవరపు వీరబాబు 80 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు వార్డు మెంబర్లు భక్తులు పాల్గొన్నారు. కాగా పెన్ను పాటను గోనెల ఉపేందర్ 16,500 రూపాయలకు దక్కించుకున్నారు.

# వలిగొండ పట్టణంలోని అక్కాచెల్లెళ్ల చెరువులలో గణనాధుల నిమజ్జనం

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 23**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణం లోని అక్కాచెల్లెళ్ల చెరువులో వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వలిగొండ లోని అన్ని వినాయక విగ్రహాలు ఈ అక్కాచెల్లెళ్ల చెరువు వద్దనే నిమజ్జనం చేయడం జరుగుతుంది. కాబట్టి వినాయక నిమజ్జనానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్ఐ ఐలాపురం నగేష్, సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, వార్డు సభ్యులు కూర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఏస్.కె. రసూల్, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఫైర్ అధికారులు , విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం

**- తుమ్మల చెరువుకు గోదావరి జలాలు విడుదల చేసిన మంత్రులు**

**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్23(మీడియా టుడే):**
రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ అశ్వాపురం మండలం మారేళ్లపాడులో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేశారు.సుమారు రూ.610 కోట్లతో చేపట్టిన ఈ పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా 22--23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అశ్వాపురం, పినపాక ప్రాంతం నుంచి గోదావరి జలాలను పాలేరు వరకు తీసుకెళ్లే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువలకు అవసరమైన అదనపు నిధులుమంజూరయ్యాయని చెప్పారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. .మారేళ్లపాడు పథకంతో అశ్వాపురం, పినపాక ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా 24 గ్రామపంచాయతీల పరిధిలోని 68 గ్రామాలకు, సుమారు 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. తుమ్మల చెరువు నుంచి



మణుగూరు ప్రాంతంలోని రెగులగండి చెరువుకు నీరు అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. మారేళ్లపాడు పథకంతో పాటు జిల్లాలో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీల సర్వే సుమారు 60 శాతం పూర్తయిందన్నారు.కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రిమ్స్, ఆదిలాబాద్‌లో అగ్ని ప్రమాదంలో
# ముగ్గురు నవజాత శిశువుల మృతిపై నివేదిక కోరిన టీజీహెచ్ఆర్సీ




**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,సెప్టెంబర్ 23:** తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ు+ు=జ గౌరవ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో, 2026 సెప్టెంబర్ 21వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రిమ్స్ =×మీలోని లిస్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ ాచీజఖలిలో సంభవించిన విషాదకర అగ్ని ప్రమాదానికి సంబంధించి పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తలపై కమిషన్ సుమోటోగా స్వీకరించింది.ఈ ఘటనపై (1): డెక్కన్ క్రోనికల్ లో "3 infants die of smoke after AC fire in RIMS baby unitµ';(2): ది హిందూ లో "3 infants killed in fire accident at RIMS Adilabad: 25 rescued"; (3): ది టైమ్స్ అఫ్ ఇండియా లో "3 preterm infants die after blaze at RIMS in AdilabadµµÑ (4): మన తెలంగాణ లో "రిమ్స్ లో అగ్ని ప్రమాదం"; (5): దిశ లో "ముగ్గురు నవజాత శిశువులు మృతి"; (6): నవ తెలంగాణ లో "ఆదిలాబాద్ రిమ్స్ అగ్ని ప్రమాదం"; (7): సాక్షి లో "ఊపిరాడలె.. ప్రాణాలు నిలవలె"; (8): నమస్తే తెలంగాణ లో "అంతులేని విషాదం. ఆదిలాబాద్ రిమ్స్‌లో షార్ట్ సర్క్యూట్.. ముగ్గురు పిల్లల దుర్మరణం" ;(9): ఈనాడు లో "చికిత్సకు వస్తే ప్రాణాలే పోయాయి" అనే శీర్షికలతో వచ్చిన వార్తలను కమిషన్ పరిగణనలోకి తీసుకుంది.వార్తా కథనాల ప్రకారం, ఎయిర్ కండిషనింగ్ యూనిట్‌కు సంబంధించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి, ాచీజఖలో దట్టమైన పొగ వ్యాపిం చింది. ఆ సమయంలో సుమారు 27 మంది నవజాత మరియు ముందస్తుగా జన్మించిన శిశువులు చికిత్స పొందుతున్నట్లు వార్తలు పేర్కొన్నాయి. ఈ ఘటన అనంతరం ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందగా, పలువురు శిశువులు పొగ మరియు శ్వాస సంబంధిత ఇబ్బందులకు గురైనట్లు, వారిని ఇతర వార్డులకు మరియు సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. అదేవిధంగా, ాచీజఖలోని ఎయిర్ కండిషనింగ్ మరియు విద్యుత్ వ్యవస్థల నిర్వహణ, ఫైర్ అలారాలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర తరలింపు ఏర్పాట్లు మరియు ఇతర అగ్ని భద్రతా చర్యలపై కూడా వార్తా కథనాల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అగ్ని భద్రతా సన్నద్ధత మరియు విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో లోపాలు ఉన్నట్లు కొన్ని వార్తా కథనాలు పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో, అగ్ని ప్రమాదానికి దారితీసిన వాస్తవ పరిస్థితులు, శిశువుల మృతికి దారితీసిన కారణాలు, ాచీజఖలో భద్రత మరియు నిర్వహణ ఏర్పాట్లు, ప్రమాద సమయంలో చేపట్టిన రక్షణ మరియు వైద్య చర్యలు, అలాగే ఈ ఘటనపై నిర్వహించిన విచారణకు సంబంధించిన అంశాలను నిర్ధారించుకోవడం అవసరమని కమిషన్ భావించింది. అందువల్ల, ఘటనకు సంబంధించిన సమగ్ర నివేదికను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి సమర్పించాల్సిందిగా కమిషన్ ఆదేశించింది. అగ్ని ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ాచీజఖలో భద్రత మరియు నిర్వహణ ఏర్పాట్లు, ప్రభావిత శిశువుల రక్షణ మరియు చికిత్సకు తీసు కున్న చర్యలు, అలాగే ఘటనపై నిర్వహించిన విచా రణలో వెలువడిన అంశాలను నివేదికలో పొందు పరచ ాలని కోరింది.ఈ వ్యవహారాన్ని తదుపరి పరిశీలన నిమిత్తం 27.10.2026కు వాయిదా వేసింది.

# 202/ఏ భూములు అమరవీరుల కుటుంబాలకు పంచాలి

**తెలంగాణ ఉద్యమకారులకూ న్యాయం చేయాలి.. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**హామీల అమలులో జాప్యం ఎందుకు?.. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్**

**ర్సంపేట సెప్టెంబర్ 23,మీడియా టుడే.** తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమక ారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 202/ఏ భూములపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, అర్హులైన అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు భూములు కేటాయించాలని కోరారు.వరంగల్ జిల్లా నర్సంపేటలోని తెలంగాణ జన సమితి డివిజన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం రాజకీయాలకు అతీతంగా సాగిందని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు తగిన గుర్తింపు, న్యాయం దక్కలేదని అన్నారు.ధరణి వ్యవస్థ పేరుతో ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలపై వచ్చిన ఆరోపణలపైనా సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. విచారణలో అక్రమాలు తేలితే బాధ్యులైన వ్యక్తులతోపాటు సంబంధిత అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా తెలం గాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని అంబటి శ్రీనివాస్ విమర్శించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ జన సమితితో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ జన సమితికి రెండు ఎమ్మెల్సీ స్థానాలు, ఐదు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ఐదు జిల్లా స్థాయి చైర్మన్ పదవులు ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని అన్నారు.నిరుద్యోగులకు భరోసా కల్పించేలా ఉద్యోగ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించి నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 95 పేరుతో పాలిటెక్నిక్ కళాశాలల



విషయంలో విద్యార్థుల్లో ఆందోళన కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వం పరిశీలించి నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు. అర్హులకు గుర్తింపు కార్డులు జారీ చేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వారికి ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహమ్మద్ మెహబూబ్ అలీ, సాంబరాతి మల్లేశం, కాసాని పద్మ, రామగిరి మాధవి, అకారపు సరోజన, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు




**నడిగూడెం, సెప్టెంబర్ 23 మీడియా టుడే:** నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన రైతు వాసికర్ల శేషుకుమార్ నిర్వహిస్తున్న సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ, హైదరాబాద్, లయోలా కళాశాల, సికింద్రాబాద్, ఐటీఎం, జీడి గోయ్యాంక్ వ్యవసాయ కళాశాలలకు చెందిన విద్యార్థులు, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, వేరుశెనగ, పండ్ల మొక్కలు, కూరగాయల పంటలను పరిశీలించారు. పంటల పెరుగుదల, నేల ఆరోగ్యం, నీటి వినియోగం, పురుగులు--తెగుళ్ల పరిస్థితిపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు. అనంతరం రైతుతో పంటల సాగు విధానాలు, ప్రకృతి వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం, నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం, జీవ ఆధారిత ఇన్‌పుట్‌లను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని కేవీకే శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు.అలాగే ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వివిధ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం, వాటి వినియోగం గురించి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కలిగిందని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఎ. నరేష్ రైతులు వాసికర్ల శేషుకుమార్, లక్ష్మీ ప్రియా, వెంకటేశ్వర్ రెడ్డి సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యం. గోపయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 66 మంది విద్యార్థులుశ్రీ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

**ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి**



**వరంగల్, సెప్టెంబర్ 23, మీడియా టుడే:** వరంగల్ జిల్లా లోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని లేనియెడల సంబంధిత ఆస్పత్రులపై చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పట్టణంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్, 2010 మరియు రూల్స్, 2022 నిబంధనల అమలు తీరును పరిశీలించారు. హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన ధృవపత్రాలు పరిశీలించడంతో పాటు ఎస్ టి పి మరియు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని డయాగ్నస్టిక్స్ విభాగం, జనరల్ వార్డులు, ఐ సి యు లను పరిశీలించి, పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. టారిఫ్ బోర్డులో ప్రదర్శించిన ఫీజుల మేరకే పేషెంట్ల నుంచి ఛార్జీలు వసూలు చేయాలని, పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత హాస్పిటల్ మేనేజ్ మెంట్ ను హెచ్చరించారు. అదేవిధంగా అవసరమైన వైద్యపరమైన డయాగ్నస్టిక్ పరీక్షలను మాత్రమే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. హాస్పిటల్‌లో అందిస్తున్న సేవలు, టారిఫ్ బోర్డు, వైద్యులు మరియు సిబ్బంది వివరాలను రిసెప్షన్ కౌంటర్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. స్కానింగ్ నిర్వహించే హాస్పిటల్ లు గాని, స్కానింగ్ కేంద్రాలు గాని తప్పకుండా పి సి పి ఎన్ డి టి యాక్ట్ 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించు కోవాలి అని అన్నారు. ఈ చట్ట ప్రకారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం నిషేధం. అలా ఎవరైనా చేసినా, ప్రోత్సహించిన, చేయుమని అడిగిన వారికి 10 వేల నుండి 50 వేల వరకు జరిమానా మరియు 3 నుండి 5 సంవత్సరం ల జైలు శిక్ష పడుతుంది అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్, 2010 మరియు రూల్స్, 2022 నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే హాస్పిటల్స్‌పై నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీ లో స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎల్.డి. కంప్యూటర్ నాగరాజు పాల్గొన్నారు.

# బొడ్డు చెన్నమ్మ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఎర్రగుంట మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు**

**- శ్రీ సిద్ధి వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మీడియా టుడే ప్రతినిధి, నాచారం, సెప్టెంబర్ 23:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎర్రగుంట మహిళా మండలి సీనియర్ అధ్యక్షురాలు బొడ్డు చెన్నమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక చిల్డ్రన్స్ అసోసియేషన్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మండ ాపాన్ని సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి, సాజన్, సాయి జెన్ శేఖర్, మేడల మల్లికార్జున గౌడ్, కట్ట బుచ్చన్న, కళ్లూ నర్సింహ, బొడ్డు శివ, అద్వైత్, గొల్లూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**




**భూపాలపల్లి మీడియా టుడేసెప్టెంబర్ 23**
భూపాలపల్లి: 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఆయుష్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. పూర్వకాలంలో అనుసరించిన సహజ జీవన విధానం, సహజ ఆహారం, ఆయుర్వేద వైద్య విధానాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆయుర్వేదం ప్రకృతి ఆధారిత వైద్య విధానమని, ప్రజలు ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదాన్ని కూడా భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆయుష్ నోడల్ అధికారి , ఆయుష్ సిబ్బంది, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య,మండల ముఖ్య కార్యకర్తలు, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండల కేంద్రంలో వినాయక మండపాలను సందర్శించిన మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు

**మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి**

**బి.ఆర్.ఎస్ టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**



**భూపాలపల్లి/టేకుమట్ల మీడియా టుడే సెప్టెంబర్ 23**
టేకుమట్ల మండల కేంద్రంలోని వివిధ వార్డులకు చెందిన గణేష్వరుడి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించడం జరిగింది అనంతరం వాళ్లు మాట్లాడుతూ టేకుమట్ల మండల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ వినాయకుని కృపాకటాక్షాలు టేకుమట్ల ప్రజలపై ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. తదనంతరం టేకుమట్ల అంబేద్కర్ కాలనీ కోలాట కళాకారులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాచర్ల మహేందర్, దూడం బిక్షపతి, దండు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఉద్యోగులు, సిబ్బందికి స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అందరితో కలిసి భోజనం చేసిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, డీవైఎస్ఓ రాందాస్, కలెక్టరేట్ ఏవో, పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత నిబంధనలు పక్కాగా అమలు కావాలి

## జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 23**
ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టం నిబంధనలను కఠినంగా అమలు చేయాలని జిల్లా స్థాయి సలహా కమిటీ అధికారులను ఆదేశించింది. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆహార భద్రత నియంత్రణ, ఆకస్మిక తనిఖీలు, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాలు (హాస్టళ్లు), పాఠశాలల్లో నెలకు కనీసం రెండింటి చొప్పున ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు/వైద్య కళాశాలల క్యాంటీన్లలో ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత లోపాలు, పారిశుద్ధ్య నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలి. నిబంధనలు పాటించని వ్యాపారాలకు నోటీసులు, ఇంప్రూవ్‌మెంట్/షోకాజ్ నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత పునఃపరిశీలన నిర్వహించాలి. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, పంచాయతీ అధికారి, జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత.- గణనాథుని లడ్డూ రూ.21,116కు కైవసం.**

**రెండో లడ్డూ రూ.15,116కు దక్కించుకున్న ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):** గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి ఆకాంక్షించారు. సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా నవరాత్రుల పాటు నిర్వహించిన పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం బుధవారం లడ్డూ ప్రసాదాల బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో మొదటి లడ్డూను మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి రూ.21,116కు కైవసం చేసుకున్నారు. రెండో లడ్డూను ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ రూ.15,116కు దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని, వినాయకుని కృపతో పట్టణ ప్రజలందరికీ మంచి జరగాలని నివేదిత లక్షాధి ఆకాంక్షించారు. మున్సిపల్ కార్యాలయంలో నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించామని, సిబ్బంది, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పండుగలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ గండూరి రమేష్, ఆర్వో జానేశ్వరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది సంగు మాధవి, ఎం.డి. గౌసుద్దిన్, యాదగిరి, ఇండ్ల మనోజ్, హరిత, వెంకటేశ్వర్లు, జె. వెంకన్న, నాగరాజు, హాజారీ రమేష్, మధు, బిక్షం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌లో అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి

## -బీఎల్‌వో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.



**నారాయణపేట జిల్లా, సెప్టెంబర్ 23, మీడియా టుడే ప్రతినిధి:**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఓ లు సమగ్రంగా సర్వే నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం నారాయణపేట పట్టణంలోని 142, 143 పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతున్న బీఎల్‌వోల సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి వివరాలను ధృవీకరించాలని, వారి నుంచి అవసరమైన ధృవీకరణ పత్రాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు ఆమె సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ ఎల్.అరుణ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీఅనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసి అధ్యాపకులు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సమీక్షఅ తర్వాత జిల్లా కలెక్టర్ నారాయణపేట మున్సిపల్ కార్యాల యాన్ని తనిఖీ చేశారు. పట్టణంలో కొనసాగుతున్న పరిశుభ్రత చర్యలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సేవలను సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 వరకు అవకాశం**

**ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి.**




**ములుగు జిల్లా సెప్టెంబర్ 23(మీడియా టుడే)** ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన నోటీసుల పంపిణీని త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు .బుధవారం జిల్లా రెవెన్యూ కార్యాలయంలో 109--ములుగు శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో, సమావేశం నిర్వహించి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతి, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల పంపిణీ, దరఖాస్తులు, అభ్యంతరాలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌పై చర్చించారు. ప్రత్యేక సమగ్ర సవరణలో గుర్తించిన మ్యాపింగ్ కాని వ్యత్యాస కేసులకు సంబంధించి మొత్తం 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 38,571 నోటీసులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన నోటీసుల పంపిణీని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. గత వారం నుంచి బుధవారం వరకు వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ప్రత్యేక సమగ్ర సవరణపై ఏవైనా సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఓటరు జాబితా సవరణకు భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను సమావేశంలో వివరించారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, తత్సమాన విద్యార్హత పొందిన అర్హులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నమూనా--18లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 28న బహిరంగ ప్రకటన జారీ చేస్తారని, అక్టోబర్ 15న మొదటి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ ఉంటుందని తెలిపారు. నమూనా--18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తారని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఈ షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో రూ.3.21 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ.

**వేలంలో దక్కించుకున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):** సూర్యాపేట పట్టణంలో వినాయకుడి లడ్డూకు అత్యధికంగా రూ.3.21 లక్షల ధర పలికింది. పట్టణంలోని శ్రీ వేదాంత భజన మందిరం ఆధ్వర్యంలో గత 75 ఏళ్లుగా పూజలు అందుకుంటున్న వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ రూ.3,21,000కు వేలంలో దక్కించుకున్నారు. గత ఏడాది ఇదే లడ్డూ రూ.2,21,000కు వేలం కాగా, ఈసారి రూ.లక్ష అదనంగా ధర పలికింది. దీంతో ఆలయానికి వేలం ద్వారా అదనపు ఆదాయం సమకూరింది. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూల సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మొరిశెట్టి లక్షాధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడపడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, జీడి బిక్షము, బైరు వెంకన్న, భజన మందిరం అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, అర్చకులు ధరూర్ సింగరాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి

**- రైతుల పంట నిల్వకు భరోసా.**

**తాడ్వాయిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాముకు శంకుస్థాపన.**

**ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలి.**

**గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారులు.**

**రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా తాడ్వాయి సెప్టెంబర్23(మీడియా టుడే)**
రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత నిల్వ సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతన్నకు అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాము నిర్మాణానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండల రైతులకు ఉపయోగపడేలా భారీ సామర్థ్యంతో గోదాము నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రహదారులపై ఆరబెట్టాల్సి వస్తోందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిల్వ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. తాడ్వాయి మండలంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మరో గోదాము నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణంతోపాటు పంట దిగుబడులు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నిర్మించనున్న గోదాము తాడ్వాయి మండల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని చెప్పారు. అక్టోబర్ నుంచి నిర్మాణ పనులకు అనుకూలమైన సమయం ప్రారంభమవుతున్నందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలానికి ముందే గోదాము నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. గిడ్డంగుల సంస్థ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. గిరిజన ఆవాసాలు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇటీవల గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారుల నిర్మాణానికి సుమారు 50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో ఎస్సీ కాలనీలకు నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఎస్టీ కాలనీల్లోనూ పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గూడాల్లో ఇంటింటికీ వెలుగులు అందించేందుకు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వచ్చే పది రోజుల్లో ప్రారంభించి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పర్యావరణానికి, అటవీ జంతువులకు ఇబ్బంది కలగకుండా గిరిజన ఆవాసాల్లో తాగునీరు, రాత్రిపూట వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు ముందుకొస్తే ఐదు నుంచి పది ఎకరాల విస్తీర్ణంలో సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం లభించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల వారీగా 50 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూముల్లో పనులు, జల సంరక్షణ గుంతలు, ఇంకుడు గుంతలు, బోర్ల వద్ద నీటి పునరుద్ధరణ నిర్మాణాలు, ఇంటి ఆవరణ ప్రహరీలు వంటి ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్ఎస్ స్టేడియం అథ్లెటిక్స్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల సత్తా

## రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 23, మీడియా టుడే :**
జెఎన్ఎస్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో నర్సంపేట పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. పోటీలలో 1వ తరగతి విద్యార్థి అర్జున్ గోల్డ్ మెడల్, రెండవ తరగతి విద్యార్థి వెంకట అక్షయ్ సిల్వర్ మెడల్, 1వ తరగతి విద్యార్థి అశ్వంత్ బ్రాంజ్ మెడల్, 1వ తరగతి విద్యార్థి అర్జున్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఇందులో అర్జున్, వెంకట అక్షయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు స్పందన, కరస్పాండెంట్ రష్మిత, అడ్మినిస్ట్రేటర్ మరియా గోరేటి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సతీష్, మహేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్పందన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు . ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ శారీరకంగా చురుకుగా ఉండటం ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ప్రతిరోజూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, విద్యపై కూడా శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# కలగా సర్వేశ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు సైబర్ నేరాలపై అవగాహన

- 9 రోజుల పాటు నిత్య అన్నదానం.. రోజూ 900--1000 మందికి భోజనం
- దుర్గానగర్‌లో 'గణేష్ సురక్ష సంకల్ప్--2026' కార్యక్రమాలు
-- సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన




**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 22:**
నాచారం డివిజన్ దుర్గానగర్‌లో దుర్గానగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కలగా సర్వేశ్ నిర్వహిస్తున్న వినాయక మండపం వద్ద గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ సుమారు 900--1000 మంది భక్తులు, స్థానికులకు భోజనం అందిస్తున్నారు.ఇదే మండపం వద్ద నిర్వహిస్తున్న 'గణేష్ సురక్ష సంకల్ప్--2026'లో భాగంగా మంగళవారం 2వ రోజు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ ధనుంజయ్ గౌడ్, డీఐ వరుణ్ కాంత్ రెడ్డి, ఎస్ఐ మైబెల్లీ పాల్గొని సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌనిక, భవాని, మాధవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, తుంగ తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ పొన్నాల రాజు, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, పాపారావు, సురేష్ ఇడపాక తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. కాపాడాలి

**పచ్చదనం పెంపే లక్ష్యంగా ముందుకు రావాలి**

**కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్**



**చేవెళ్ల, సెప్టెంబర్ 23 (మీడియా టుడే)**
మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడమే నిజమైన పర్యావరణ పరిరక్షణ అని 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. ప్రజలు, విద్యార్థులు మొక్కల పెంపకానికి బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంచడం వల్ల విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23 (మీడియా టుడే):**



తెలంగాణ ఉద్యమ నాయకులు, కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ చిరబోయిన మల్లేష్ మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించినారు.మరియు కొలనుపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి సుభాష్ మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇటీవల మరణించిన వడ్లకొండ సోములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.ఆలేరు పట్టణంలో కటికం మల్లేష్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. పలువురి చిత్ర పటాలకు నివాళులు అర్పించి వారివారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్. వారివెంటా మండల, గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య కురుమ పేరు పెట్టాలి

**మల్లపురం కురుమ సంఘం నాయకులు కర్రె చంద్రశేఖర్ కురుమ**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23 (మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వరంగల్ (మామునూరు) ప్రతిపాదిత విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య కురుమ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య కురుమ  త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం.వరంగల్ గడ్డపై పుట్టిన ఈ మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ఆయన త్యాగానికి తగిన గౌరవం మాత్రమే కాదు---తెలంగాణ పోరాట చరిత్రకు దక్కే సముచిత గుర్తింపు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కురుమల పాత్ర మొదటి నుంచే ఉన్నది కాబట్టి ఈ దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెడితే యావత్ కురుమ సమాజం కు గుర్తింపు కూడా వస్తదని మేము ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లాపురం వార్డు సభ్యులు కర్రేంద్రశేఖర్ కురుమ కురుమ యూత్ అధ్యక్షులు  మోటే శేఖర్ కురుమ, గౌడ కరుణాకర్ కురుమ కర్రె శ్రీశైలంకురుమ, మోటే సురేష్, కర్రే భూషోల స్వామి, తదితరులు ఉన్నారు

# ములుగు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**

**15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు**

**జిల్లాలో పర్యాటక, వైద్య, రవాణా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**లక్ష్మీనగర్‌లో 5.95 కోట్లతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును ప్రారంభించిన**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా సెప్టెంబర్23(మీడియా టుడే)**
ములుగు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు లక్ష్మీనగర్‌లో 5.95 కోట్ల పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు పట్టణ విస్తరణకు అనుగుణంగా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. బృందావనం కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో నివాసాలు విస్తరించడంతో స్థానికుల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గతంలో మంజూరైన రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు .ములుగు గ్రామ పంచా యతీగా ఉన్న సమ యంలో మంజూరైన అభివృద్ధి పనులతోపాటు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత పెరిగిన అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ట్యాంకులు, తోపుకుంట మినీ ట్యాంక్‌బండ్, అంతర్గత రహదారులు, స్మశానవాటిక అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం సమర్పించిన వినతులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి వివిధ శాఖల సమన్వయంతో నిరంతరం పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతోపాటు కొత్తగా అవసరమైన పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ములుగులో 15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని, జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ములుగు పరిసర ప్రాంతాల్లో పర్యాటక సదుపాయాలను విస్తరించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మల్లూరు క్షేత్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను నిర్మాణ నిపుణులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర అంచనాలు రూపొందించనున్నట్లు చెప్పారు. అవసరమైన మిగతా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.మేడారం సమ్మక్క--సారలమ్మ క్షేత్ర పరిసరాల్లో భక్తులు, స్థానికులకు మెరుగైన సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి, రహదారులు--భవనాల శాఖ అతిథిగృహం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జాతర ప్రాధాన్యం, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.మారుమూల గ్రామాలకు అనుసంధాన రహదారులు, గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, నీటి ట్యాంకుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా, తాగునీటి వసతులు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల ధాన్యం నిల్వ సమస్య పరిష్కారానికి ప్రతి మండలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో గోదాం నిర్మించేందుకు వ్యవసాయ శాఖకు నివేదికలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రతిపాదనల పరిశీలన అనంతరం గోదాముల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. మంజూరైన పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ బానోత్ రవిచందర్, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చేక్క వెంకటేష్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందం కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాలు దాటుతున్న ఇప్పటికే గ్రామీణ ప్రాంత కళాకారులకు కవులకు అన్ని రంగాల కళాకారులకు ఆదుకోలేక రాష్ట్ర ప్రభుత్వాలు పోతున్నాయి ఇప్పటికైనా గ్రామీణ కళాకారులను ఆదుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి యారిగుట్టపై జరిగే బ్రహ్మోత్సవాలకు అవకాశం కల్పించాలని కళాకారులకు బ్యాంకులలో రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు  ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోలాట కళాకారులు  కొంపల్లి పుష్ప, బాకీ నరసమ్మ, మచ్చ కృష్ణవేణి, కూరెల్ల సబిత, మచ్చ పద్మ, కూరేల్ల వినోద, మచ్చ సరిత, కూరెల్ల మల్లమ్మ, మచ్చ సునీత, మచ్చ విజయ, తుమ్మలగూడెం అండాలు, తుమ్మల గూడెం సంధ్య, కూరెళ్ల సావిత్రి, తుమ్మల గూడెం మమత, మచ్చ సంధ్య తదితరులున్నారు.

# కైలాసపురంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ దంపతులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం - కాచారంలోని అర్చక స్వామి డా. వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకం, పూజలు, అర్చనలు, భజనలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామివారి కృష్ణానది జల గంగతో పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగింది.అలాగే గుంటూరు జిల్లాలో వెలసిన శ్రీ అమరేశ్వర స్వామివారి అడూపా ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగింది.శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపకటాక్షంతో బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామివారి అనుగ్రహంతో ఘన సన్మానం. ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దటూరి రమేష్ గుప్తా - లక్ష్మి దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రవణ్ కుమార్,బిజ్జాల విశ్వనాథం, కళావతి,గుంటూర్ జిల్లా వాస్తవ్యులు కూరపాటి కృష్ణ, కూరపాటి మహాలక్ష్మి, శ్రీనివాస్, నవిన్,తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలలో పలు గణనాథుడి మండపాలను సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్,

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బుధవారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండల కేంద్రంలోని టెంపుల్ సిటీ కాలనీ, అన్నేపర్తి యువజన సంఘం, ఓల్డ్ సిటీ అసోసియేషన్, సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండలంలోని మాసన్ పల్లి గ్రామంలో హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు.

# తిమ్మాపురం లింగ సమానత్వంపై యువతి యువకులకు అవగాహన కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బోస్కో సేవ సంస్థ  విలీడ్ సహకారంతో "నీడ్స్" మంచి పరిసరాలు విద్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లింగ సమానత్వం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు యువత అభివృద్ధిపై యువతి యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీడ్స్ సంస్థ అధ్యక్షులు కానుగంటి. శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వాన్ని సాధించడం యువత సమగ్ర అభివృద్ధికి మరియు దేశాభివృద్ధికి కీలకము అన్నారు.నేటి యువత కేవలం రేపటి పౌరులు మాత్రమే కాదు నేటి సమాజిక మార్పుకు ప్రధాన శక్తులు అన్నారు. యువతులు విద్య ఉద్యోగ రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఆర్కెల శిరీష మాట్లాడుతూ యువతి యువకులు ఇల్లాలు/భర్త అని తేడా లేకుండా ఇంటి పనులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయా యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీలో ఫార్మర్ రిజిస్టర్ కార్యక్రమం:ఏఈఓ రాజశేఖర్

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని రైతులు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని ఏఈఓ రాజశేఖర్ తెలిపారు. బుధవారం రోజు రైతులు ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్టర్ కార్యక్రమం చేయడం జరిగింది. ఆత్మకూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఇంకను పెండింగ్ 580 ఉన్నాయనీ ప్రతి రైతు కచ్చితంగా నమోదు చేసుకోవాలిని ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోని ఎడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు  కోల్పోవడం జరుగుతుందని అన్నారు.ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవడానికి చివరి తేదీ: 30 /9/2026 కావున ప్రతి రైతు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాననీ ఏఈఓ రాజశేఖర్ అన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఇప్ప సాయికుమార్

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద దర్శనానికి వచ్చిన భక్తుడు వీల్ చైర్ బ్యాటరీ శనివారం రోజున తప్పిపోవడం జరిగింది.శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్లో కాంటాక్ట్ ఉద్యోగం కొనసాగిస్తున్న ఇప్ప సాయికుమార్ వీల్ చైర్ బ్యాటరీ వెతికి పట్టుకొని  పోగొట్టుకున్న శ్రీనివాస్ కి సమాచారం ఇచ్చి తిరిగి వీల్ చైర్ బ్యాటరీ అప్పజెప్పిన సాయికుమార్.ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగం పట్ల నిబద్ధత ఉన్న వ్యక్తి సాయికుమార్ అందుకే బ్యాటరీని వెతుకులాడి అతనికి అప్పజెప్పి మానవత్వాన్ని చాటుకున్నాడు.  సాయికుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్.

# బి స్మాట్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కు సన్మానం

**ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 23(మీడియా టుడే):**



బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా కొండూరి మల్లేష్ గౌడ్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా వారిని బుధవారం రోజున బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు  గోడల్ల బాలరాజు గౌడ్ మరియు సంఘం సభ్యులు కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మెరుగు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో కొత్త పింఛన్ల మంజూరుకు ఇంటింటి వెరిఫికేషన్



ములుగు జిల్లా బండారుపల్లి సెప్టెంబర్23(మీడియా టుడే)

ములుగు: ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పింఛన్ల మంజూరు కోసం వెరిఫికేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హుల వివరాలను ఇంటింటికీ వెళ్లి పరిశీలించి నమోదు చేశారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బొక్క నరేష్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదాల కిషోర్ పాల్గొని లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. కొత్తగా మంజూరు కానున్న పింఛన్ల దరఖాస్తులను నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సీతక్క ఇప్పటికే వెల్లడించినట్లు తెలిపారు. కొత్త పింఛన్ల కోసం జరుగుతున్న ఇంటింటి వెరిఫికేషన్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 23, మీడియా టుడే :

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణం , నర్సంపేట మండలం, దుగ్గొండి , నల్లబెల్లి , ఖానాపూర్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 146 మంది లబ్ధిదారులకు 1 కోటి 46 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఉమారాణి, మునిసిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు బొబ్బల రమణా రెడ్డి , శోకల శ్రీనివాస్ రెడ్డి, చెన్నూరు కిరణ్ రెడ్డి, కంకల ప్రసాద్ , రఘుపతి రావు , వల్లే శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు , మునిసిపల్ వైస్ చైర్మన్ నరేందర్ , కౌన్సిలర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

**200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం..**

**25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం..**

**నవ సమాజ నిర్దేశకులు గురువులు**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 23 :

ఒక దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని.. ప్రతి విద్యార్థిని భావిభారత పౌరుడుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ప్రతి ఏటా సన్మానించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజంలో వస్తున్న మార్పులను తెలియజేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాల ఉమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల ద్వారా పోటీ ఏర్పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అభినందించారు.. ప్రతి రంగంలో పటాన్ చెరు నియోజకవర్గానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.. ప్రభుత్వ ప్రైవేటు తేడా లేకుండా గత 24 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. టెక్నాలజీని మనిషి ఎదుగుదలకు ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని.. అదే టెక్నాలజీని దుర్వినియోగం చేస్తే సమాజానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక ప్రవర్తన పై ఎప్పటికప్పుడు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకత కోసమే స్మార్ట్ రేషన్ కార్డులు

**ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.**



నడిగూడెం, సెప్టెంబర్ 23 మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తుందని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రజా ప్రభుత్వం ఖుఅవిత్రీశ్రీతఅ్రీఅ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రేషన్ కార్డుదారుడు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోవాలని అన్ని అన్ని రకాల సమాచారంతో స్మార్ట్ కార్డు రూపొందించినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామంలో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, నారాయ సరస్వతి రాము, బూతల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, డీలర్లు మాధవి, కల్పన, ఆశా కార్యకర్త లక్ష్మీ నాయకులు గుండు విజయ రామారావు, దున్నా రాజు, జలీల్, కాసాని పుల్లయ్య, దస్తగిరి, వందిటి శ్యామ్, దున్నా వీరమ్మ గంటే పంగు ముత్యాలమ్మ, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

**ఖమ్మంలో సెప్టెంబర్ 28-30 వరకు జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం**

# (ఏ ఐ కె ఎం ఎస్)జాతీయ 4 వ మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐకెఎంఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**



ఆలేరు అర్బీ, సెప్టెంబరు23(మీడియా టుడే):

ఖమ్మంలో సెప్టెంబరు 28 నుంచి 30 వరకు జరుగు అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ , జిల్లా నాయకులు చిరబోయిన కొమురయ్య రైతుకూలీలను, ప్రజలను,ప్రజా స్వామిక వాదులను కోరారు. బుధవారం (సెప్టెంబర్ 23)నాడు ఉదయం కాచారం గ్రామంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గం ఇంటింటికీ తిరిగి మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్,కొమురయ్య మాట్లాడుతూ, పాలక వర్గ పార్టీల ముఖ్యంగా,కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దివాలా తీయించడానికి బడా కార్పోరేట్ సంస్థలకు మరి ముఖ్యంగా అమెరికా వాడికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకొని దేశీయ వ్యవసాయ ఉత్పత్తులను,ఆహార పదార్థాలను,ఇతర అనేక దేశీయ వస్తువులను అన్నింటినీ ఉపయోగం లేని వాటిగా చేసి,సర్వం విదేశీ వస్తువులపై ఆధారపడే విధంగా దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్న బీజేపీ దేశాన్ని, దేశ ప్రజలను,రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని నాశనం చేయమన్నదని ఆరోపించారు. ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభలలో బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలపై, వీబీ జీ రామ్ జీ పథకం,స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తదితర అనేక రైతు వ్యతిరేక విధానాలపై లోతైన చర్చలు జరిపి భవిష్యత్ రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయడానికి కార్యాచరణను రూపొందించుకోవడం, ఐక్య రైతు ఉద్యమాలను నిర్మించే దిశగా మహాసభలలో దిశ నిర్దేశం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బర్ల బాబు, చిరబోయిన కొమురయ్య, మేకల వెంకటేష్,ఇరగదిండ్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాల సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్**

**శాంతిభద్రతలు, ట్రాఫిక్ మరియు భద్రతకు ప్రత్యేక చర్యలు**



ఆలేరు అర్బీ, సెప్టెంబరు23 (మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2026 వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలాలు, గ్రామాలు మరియు పట్టణాల్లో సుమారు 4,000 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. వీటిలో మంగళవారం రోజు వరకు సుమారు 750 విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించబడింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో రేపు జిల్లాలో సుమారు 2,000 నుంచి 3,000 వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయి. వీటిలో భువనగిరి డివిజన్ పరిధిలో సుమారు 800, యాదాద్రి సబ్-డివిజన్ పరిధిలో సుమారు 850, చౌటుప్పల్ సబ్-డివిజన్ పరిధిలో సుమారు 1,350 విగ్రహాల నిమజ్జనం కానున్నాయి. నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రత కోసం బందోబస్తులో అదనపు ఎస్పీలు-02, డీఎస్పీలు-04, ఇన్స్పెక్టర్లు-15, ఎస్ఐలు-30, సుమారు 500 మంది ల ఆర్మ్‌డ్ ట్రాఫిక్ పోలీసు,సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ,స్పెషల్ బ్రాంచ్, స్పెషల్ టీమ్స్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్, క్రైమ్ టీమ్స్ అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు మరియు పోలీస్ వారికి సహకారంగా పైర్ సిబ్బంది మరియు ఎన్టిఆర్ఎఫ్ సిబ్బంది, మున్సిపాలిటీ గ్రామపంచాయతీ ఎలక్ట్రిసిటీ మరియు తదితర శాఖల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు."భువనగిరి పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లు": భువనగిరి పట్టణంలో గణనాథుని శోభాయాత్ర నిర్వహించనున్నారు. విగ్రహాల నిమజ్జనం భువనగిరి చెరువులో సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖతో పాటు మండపాల నిర్వాహకులు, సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా జిల్లాలోని ముఖ్యమైన నిమజ్జన ప్రాంతాలైన బీబీనగర్ చెరువు, రాయగిరి చెరువు, యాదగిరిగుట్ట నల్లచెరువు, గోధుమకుంట చెరువు, ఆలేరు సాయిగూడెం చెరువు, రాఘవాపురం చెరువు, వలిగొండ చెరువు, సంగెం భీమలింగం కత్వ, రామన్నపేట తుమ్మలగూడెం చెరువు, చౌటుప్పల్ చిన్నకొండూరు చెరువు, మల్కాపూర్ చెరువు, డి. నాగారం చెరువు, మోత్కూరు చెరువు మరియు పోచంపల్లి చెరువు తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు,గజ ఈతగాళ్లు, లైటింగ్,బారికేడింగ్,సీసీటీవీ కెమెరాలు మరియు ఇతర అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు నీటిలోకి దిగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడుతుంది. ప్రజలకు ముఖ్య సూచనలు: వినాయక విగ్రహాల ఊరేగింపులను నిర్ణయించిన మార్గాల్లోనే నిర్వహించాలి. నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి లోపలికి వెళ్లరాదు. పిల్లలు, వృద్ధులు మరియు మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ట్రాక్టర్లు, లారీలు తదితర వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించరాదు. వాహనాలపై నిలబడి లేదా ప్రమాదకరంగా ప్రయాణించరాదు. ఊరేగింపు సమయంలో అగ్నిప్రమాదాలకు లేదా ఇతర ప్రమాదాలకు కారణమయ్యే విధంగా బాణసంచా వినియోగించరాదు. డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలి. ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు మరియు సున్నిత ప్రాంతాల వద్ద శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా శబ్దం చేయరాదు. నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, పోలీసు బందోబస్తు మరియు ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు లేదా అనుమానాస్పద వ్యక్తులు/వస్తువులు కనిపించినా వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దు మరియు వాటిని ఫార్వర్డ్ చేయవద్దు. నిమజ్జన సమయంలో ప్రజలు క్రమశిక్షణ పాటిస్తూ, ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలి. వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టింది. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు మరియు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి, వినాయక నిమజ్జన వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో మరియు సురక్షితంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ కోరారు.

# పోషకాహార లోపానికి చెక్ పెట్టాలి

**ఘనంగా 9వ పోషణ మాస మహా కార్యక్రమం**

**గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన**

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 23:

ఉప్పల్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో 9వ పోషణ మాస మహా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సరళ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని సంపూర్ణంగా నివారించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హోమ్ రేషన్‌తో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి పిల్లలకు అందించాలని సూచించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తల్లులకు వివరించారు. అర్హులైన లబ్ధిదారులందరూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని సూపర్వైజర్ సరళ తెలిపారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీవాసులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురారిశెట్టి ఉమ, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరళ, యాఖుబ్ పాషా, కార్యనిర్వాహకులు విద్యాసాగర్, ఆశా కార్యకర్తలు విజయ, కోమలత, ఉప్పలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు బి. పద్మ, బి. శోభారాణి, బి. లక్ష్మమ్మ, డి. ఉమారాణి, పి. ఉపేంద్రమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ




చిన్నెంల, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):

తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు వీకే పహాడ్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు వివిధ ఆయుర్వేద ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీకే పహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఇందిరా వారణాసి ఆధ్వర్యంలో ప్రజలతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేదాన్ని పాటిస్తాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. యోగా నిపుణుడు డి.ఉప్పలయ్య నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఆయుర్వేదం సూచించే దినచర్య, ఋతుచర్యలను పాటిస్తూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇందిరా వారణాసి, ఫార్మసిస్ట్ ఏ.నాగభూషణం, ఎన్ఎన్ఓ పి.ఉపేంద్ర, యోగా నిపుణుడు డి.ఉప్పలయ్య, చిన్నెంల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయేంద్ర, ఫార్మసిస్ట్ శోభ, హెల్పర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యాన్ని పల్లె ప్రజలకు చేరువ చేయాలి

**మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి.**

**ఏటూరునాగారం ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు.**

**జాతీయ ఆయుర్వేద దినోత్సవ శిబిరాన్ని ప్రారంభించిన**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా సెప్టెంబర్23(మీడియా టుడే)

ఆయుర్వేద వైద్య సేవలను మారుమూల గ్రామాల ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆయుష్ విభాగం అధికారులకు సూచించారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఆయుర్వేదం పురాతన వైద్య విధానమని, గ్రామీణ ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా శిబిరాలు నిర్వహించాలని అన్నారు. వర్షాకాలంతోపాటు రాబోయే కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న మారుమూల గ్రామాలకు వైద్య బృందాలు వెళ్లాలని మంత్రి తెలిపారు. శిబిరాల తేదీలను ముందుగానే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి, ఎక్కువ మంది ప్రజలు సేవలు పొందేలా చూడాలన్నారు. ఈ నెల 27న చిన్న బోయినపల్లిలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య బృందం పాల్గొనాలని కోరారు. ఏటూరునాగారంలోని ఆయుర్వేద ఆసుపత్రికి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రి పక్కా భవనాలు, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ బానోత్ రవిచందర్, వైద్య బృందం, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వీ హబ్ ను సందర్శించిన గీతం విద్యార్థినులు

## గీతం మహిళా సాధికారిత సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు

### వ్యవస్థాపకత, స్టార్టప్ లపై అవగాహన



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 23 : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థినులు బుధవారం వీ హబ్ (జెబు ఆబ్దీ )ను సందర్శించారు. గీతం మహిళా సాధికారిత సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పారిశ్రామిక సందర్శన ద్వారా విద్యార్థులకు వ్యవస్థాపకత, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై విలువైన అవగాహన కల్పించారు. మహిళా సాధికారిత సెల్ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పరేడ్కర్ పర్యవేక్షణలో, సుమారు 40 మంది విద్యార్థినులు, ఐదుగురు మహిళా అధ్యాపకులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం భారతదేశపు మొట్టమొదటి రాష్ట్ర-ఆధారిత నోడల్ సంస్థ అయిన వీ హబ్, విద్యార్థులకు ఆవిష్కరణ, వ్యాపార సృష్టి, మార్గదర్శకత్వం, నెట్ వర్కింగ్, పారిశ్రామిక మద్దతుపై అవగాహన కల్పించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వాస్తవ ప్రపంచ పారిశ్రామిక పద్ధతులతో అనుసంధానించుకోవడంతో పాటు, మహిళా నేతృత్వంలోని వ్యవస్థాపకత, నాయకత్వం, సృజనాత్మకత, సమస్య-పరిష్కారంపై అవగాహన పొందారు. ఇది వారి వృత్తిపరమైన, వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడే ఒక అర్థవంతమైన అనుభవపూర్వక అభ్యాస అవకాశంగా ఉపయోగపడింది. ఈ సందర్శనలో సీఎస్ఎస్ఈ విభాగం నుంచి జ్యోతి బంకాపల్లి, డాక్టర్ అపర్ణ, ఆర్కిటెక్చర్ విభాగం నుంచి డాక్టర్ సౌపూర్ణి పాల్, మనస్తత్వశాస్త్ర విభాగం నుంచి డాక్టర్ దుర్గేష్ నందిని తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం ఇటువంటి విజ్ఞానదాయకమైన, పరిశ్రమ ఆధారిత కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ నాయకత్వానికి, మహిళా సాధికారత విభాగానికి విద్యార్థి బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# కొలనుపాక మాజీ సర్పంచ్ మల్లేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, సెప్టెంబర్23(మీడియా టుడే)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ చిరబోయిన మల్లేష్ యాదవ్ మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యఅంతిమయాత్రలో పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు

# కూచూరు గ్రామానికి చెందిన దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరికి 'బలిదాన్' అవార్డు.

మహబూబ్‌నగర్, సెప్టెంబర్23(మీడియా టుడే)



:-మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్ పేట్ మండలంకూచూరు గ్రామానికి చెందిన దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరి కి భారత సైన్యంలో అత్యున్నత ధైర్యసాహసాలు, త్యాగానికి ప్రతీక అయిన బలిదాన్ బ్యాడ్జ్ వరించింది. "బలిదాన్ పరమ ధర్మ" అనే నినాదంతో కూడిన ఈ బలిదాన్ బ్యాడ్జ్, భారత సైన్యం యొక్క పారా (పారా స్పెషల్ ఫోర్సెస్) యూనిట్ల అత్యున్నత కార్యాచరణ చిహ్నం.అవార్డు ప్రదానోత్సవంలో భాగంగా ఈరోజు పాలమూరులోని ఎం.ఎస్. డిగ్రీ కళాశాల సమీపంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో, యాదగిరి భార్య లలితకు కర్ణాటకలోని చిత్రదుర్గం ఆర్మీ సెంటర్ కు చెందిన అధికారులు సుబేదార్ సునీల్ కుమార్ తివారీ మరియు విజయ్ కుమార్ లు ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ బోర్డు అధికారులైన శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ మరియు వేణుగోపాల్ రెడ్డి తో పాటు గ్రామస్తులు, సహోద్యోగులు, మిత్రులు, కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొని యాదగిరికి ఘనంగా నివాళులర్పించారు.

# గణనాథుడి చెంత మత సామరస్యం

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన మహ్మద్ జాహెద్

### భక్తులకు అన్నప్రసాద వితరణ



చేవెళ్ల సెప్టెంబర్ 23 (మీడియా టుడే) మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా చేవెళ్లలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బీఆర్ఎస్ చేవెళ్ల మండల మైనార్టీ నాయకుడు మహ్మద్ జాహెద్ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాహెద్ మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ పండుగలను కలిసిమెలసి జరుపుకోవడం అభినందనీయమన్నారు. మత సామరస్యం, సోదరభావం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.కార్యక్రమంలో కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

## - ఆయుష్ వైద్య విధానాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి

## - ప్రజల్లో నమ్మకాన్ని పెంచే బాధ్యత వైద్యులదే



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 23: జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. లింగరాజు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలోనూ ఆయుష్ వైద్య విధానాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందన్నారు. వైద్యులు బాధ్యతతో పనిచేసి ప్రజల్లో ఆయుష్ వైద్యంపై నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. రామసుబ్బారావు, డా. రామచంద్రరెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ వైద్య విధానాలకు ప్రోత్సాహం అందిస్తున్నాయని, వాటిని ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన బాధ్యత యువ వైద్యులపై ఉందన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసరెడ్డి, డా. కృష్ణమూర్తి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. పార్థసారథి, కళాశాల, ఆసుపత్రి వైద్యులు, పీజీ స్కాలర్స్, ఇంటర్న్స్ పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిలో వన్‌గ్రామ్ గోల్డ్ గెలుచుకున్న వేములపల్లి హేమంత్ (రాజా )

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 23



నర్సంపేట పట్టణంలోని సరోజినీదేవి రోడ్డులో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అభ్యుదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రా కార్యక్రమంలో వేములపల్లి హేమంత్ వన్‌గ్రామ్ గోల్డ్‌ను గెలుచుకున్నారు.ఈ సందర్భంగా వేములపల్లి హేమంత్ కుటుంబ సభ్యులు వేములపల్లి లింగమూర్తి, కోమలను అభ్యుదయ యూత్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం డ్రాలో గెలుచుకున్న వన్‌గ్రామ్ గోల్డ్‌ను వారి కుటుంబానికి బహూకరించారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ యూత్ క్లబ్ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువత ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రేషన్ కార్డు వచ్చింది.. చిరునామా మారింది..!

### తప్పుల కార్డులపై లబ్ధిదారుల ఆందోళన.. సరిచేసి మళ్లీ పంపిణీ చేస్తామన్న అధికారులు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో వట్టిపల్లి గ్రామంలో పలు పొరపాట్లు వెలుగులోకి వచ్చాయి. బుధవారం లబ్ధిదారులకు కార్డులు అందజేస్తున్న సమయంలో చిరునామాలు, పిన్‌కోడ్‌లు తప్పుగా నమోదైన విషయం బయటపడింది.వట్టిపల్లికి చెందిన గుడ్ల పోచవ్వకు అందిన కార్డులో నివాస గ్రామం వట్టిపల్లికి బదులుగా అలిరాజ్‌పేటగా, పిన్‌కోడ్ సైతం తప్పుగా నమోదైంది. దీంతో ఆమె అవాక్కయ్యారు. పోచవ్వతో పాటు పలువురు లబ్ధిదారుల కార్డుల్లోనూ చిరునామాలు, పిన్‌కోడ్‌లు, ఇతర వివరాల్లో పొరపాట్లు ఉన్నాయని వారు తెలిపారు.ఐదు వార్డులకు సంబంధించిన కార్డులు సక్రమంగా వచ్చినప్పటికీ.. మిగిలిన వార్డుల కార్డుల్లో పలు తప్పులు ఉన్నాయని లబ్ధిదారులు వాపోయారు. దీంతో కార్డులు తీసుకునేందుకు వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే మండలంలోని పరిస్థితి కూడా ఇలానే జరిగిందని తెలిపారు.ఈ విషయంపై మీడియా టుడే రిపోర్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, మళ్లీ తిరిగి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్డులు అందించాలని లబ్ధిదారులు కోరారు.

# రీజనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 23 :





విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, తగిన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ బుధవారం కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, స్టోర్ రూమ్, పడక గదులు, మరుగుదొడ్లు, భోజన ఏర్పాట్లు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, ఆహార పదార్థాల నాణ్యత, వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాల పరిస్థితిపై సీనియర్ సివిల్ జడ్జి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం తయారు చేసే ప్రదేశం పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాల్సి ఉండగా, అక్కడ కనిపించిన అసౌకర్యకర పరిస్థితులపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అలాగే స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లేని కూరగాయలు, ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,సరఫరా,నిల్వ, వంట, వడ్డింపు ప్రక్రియలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.మరుగుదొడ్ల పరిశుభ్రతపై కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు రోజువారీగా వినియోగించే మరుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన మెనూ, ఆహార నాణ్యత, పరిమాణం, సమయపాలన, తాగునీటి సౌకర్యం, వసతి గదుల పరిస్థితి, పడకల సౌకర్యం, వైద్య సేవలు తదితర అంశాలపై కూడా ఆయన వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు న్యాయవాదులు ఏ.కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎలుగు తన్మయి, ప్యానెల్ న్యాయవాది నజీమా సుల్తానా పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడిని ఖండించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ

### గాయపడిన జర్నలిస్ట్ నర్సింలును గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శ

### జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత.



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 23) జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ ప్రాంతంలో నిన్న రాత్రి 7 గంటల సమయంలో విధులు ముగించుకొని ధరూర్ కు ప్రయాణిస్తున్న రిపోర్టర్ నర్సింలు పై సంఘాల చెరువు సమీపంలో ఇద్దరు వ్యక్తులు పాత కక్షలు మనసులో పెట్టుకొని దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది.సంఘటన గురించి తెలుసుకున్న కొంతమంది జర్నలిస్టు మిత్రులు రూరల్ ఎస్సై శ్రీకాంత్ కు సమాచారం అందించగా వెంటనే కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ సంఘాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింలుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావుని కోరారు.జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ పత్రికల్లో సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ఆసరాగా చేసుకుని కొంతమంది జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఫోన్లో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ద్వితీయ శ్రేణికి చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నావ్ అంటూ జర్నలిస్టులను బెదిరింపులకు గురి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు ప్రధాన కార్యదర్శి జి నాగరాజు ఉపాధ్యక్షులు సురేష్ శ్రీనివాసులు కేవీ తిమ్మప్ప టి వీరన్న మహబూబ్ వరప్రసాద్ ఐలియాస్ విష్ణువర్ధన్ గౌడ్ సత్యం ధరూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేగదూడ మృతి, భయంలో ప్రజలు

తాండూర్,సెప్టెంబర్ 23():



మండలం బెంబర్ శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపింది. పొలంలో ఉన్న రైతు సాయినాథ్‌కు చెందిన లేగదూడపై చిరుత దాడి చేసి చంపేసింది. సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శంకర్ ఘటనాస్థలానికి చేరుకుని లేగదూడ మృతదేహాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు ధైర్యం చెప్పిన అధికారులు, ప్రజలు, రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా, నిత్యం చిరుత సంచారంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని, వెంటనే బోను ఏర్పాటు చేసి చిరుతను బంధించాలని బెంబర్ గ్రామస్థులు అటవీశాఖ అధికారులను కోరారు.

# అచ్చంపేటలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

### ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



అచ్చంపేట పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలోటీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఒ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలు మరియు వాటి పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# గద్వాల జిల్లా కలెక్టర్ కు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఆహ్వానం.

### ఉత్తమ నీటి నిర్వహణ విధానాలపై ఈనెల 24న ప్రజెంటేషన్ ఇవ్వనున్న కలెక్టర్.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 23)



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌ను ఈనెల 24న ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక సెషన్‌కు ఆహ్వానం లభించింది.ఈ సందర్భంగా బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ అంశంపై గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉత్తమ నీటి నిర్వహణ విధానాలు, అనుభవాలను తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభించనుంది. తద్వారా ఆయా ఉత్తమ పద్ధతులను జిల్లాలో, ముఖ్యంగా పీఎండీకేవై కార్యక్రమం కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్వయించుకునేందుకు ఉపయోగపడనుంది.జాతీయ స్థాయి వేదికపై జిల్లా తరఫున ప్రజెంటేషన్ ఇవ్వడానికి లభించిన ఈ అవకాశంతో జిల్లా ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఘనంగా 11 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం మన్ననూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సిబ్బంది, డా.అరుణ క్రాంతి ఫార్మసిస్ట్ భాస్కర్,యోగా సిబ్బంది సురేష్ ,వద్ద ఆధ్వర్యం లో ఆయుర్వేద మెగా క్యాంప్ మెడికేషన్ యోగా ఆసనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీమతి మంజుల రాజారాం గారు,మరియు సత్యనారాయణ గారు,మార్కెట్ కమిటీ డైరెక్టర్,సూర్యా ,పంచాయతీ సెక్రటరీమరియు గ్రామ ప్రజలు పాల్గొని వివిధ దీర్ఘకాల వ్యాధులకు సంబంధించిన చికిత్సలను అందుకున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో : మీడియా టుడే , సెప్టెంబర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 30 వ తేదీన జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే బుధవారం రోజున పోలీస్ అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా, ఇతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్ కోసం ప్రదేశాలను పరిశీలించి,భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. వివిఐపీ, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ శ్రీనివాస్,ఆర్ ఐ డీఈ శంతయ్య, ఎస్.ఐ లు గణేష్, నాగరాజు, రాజు, సిబ్బంది ఉన్నారు.

# యువ రైతు మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ఉడిమిళ్ళ వద్ద మంగళవారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో ఉడిమిళ్ళ గ్రామానికి చెందిన పరమేష్, దేవరాజ్, అనే ఇద్దరు యువకులు వ్యవసాయ పొలానికి బైక్ పై వెళు తుండగా అదుపుతప్పి కింద పడ్డారు. తీవ్ర గాయాలైన పరమేష్ (30) చికిత్స పొందుతూ మృతి చెందాడు. దేవరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి పెద్దదిగా ఉన్న యువ రైతు పరమేష్ మృతితో గ్రామంలో మృతుడి కుటుంబంలో ఆరో తరగతి మండలం విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు పరమేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# హలో విద్యార్థి.. చలో హన్మకొండ

### ఏబీవీఎస్‌ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను విజయవంతం చేయండి.

### ఏబీవీఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలమూల ప్రేమ్‌కుమార్.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యాహక్కు పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలమూల ప్రేమ్‌కుమార్ అన్నారు .అచ్చంపేటలోని బుధవారం ప్రగతి జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ అచ్చంపేట నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలకు సంబంధించిన గోడపత్రికను జిల్లా కార్యదర్శి బలమూల ప్రేమ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీల్లో హనుమకొండ జిల్లా కేంద్రంగా నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలకు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేకమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని ఆలస్యం చేయకుండా సకాలంలో అందించాలని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయడం, మౌలిక వసతులు కల్పించడం, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, పడకలు, పుస్తకాలు వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని కోరారు.అదేవిధంగా మహిళా విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రేమ్‌కుమార్ అన్నారు. విద్యాసంస్థల్లో మహిళా విద్యార్థులపై వేధింపులు, బెదిరింపులు, వివక్ష లేదా ఇతర దాడులకు తావులేకుండా పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిపై వేగంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధిత విద్యార్థినులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థినులు భయపడకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే విధంగా కళాశాలలు, హాస్టళ్లలో ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థలు, భద్రతా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. విద్య వ్యాపారం కాకూడదని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, అనవసరమైన పుస్తకాలు--యూనిఫాం భారం, విద్యార్థుల సర్టిఫికెట్ల నిలిపివేత వంటి సమస్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.విద్యార్థుల హక్కుల కోసం జరిగే పోరాటాలకు మరింత బలం చేకూర్చేందుకు 28, 29, 30 తేదీల్లో హనుమకొండలో జరిగే ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలకు విద్యార్థులు, యువత భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఫన్నీ అర్జున్, శిల్ప, కళ్యాణి, పవన్, రవి, ప్రశాంత తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

## సెప్టెంబర్ 30లోగా నమోదు చేసుకోవాలి

## రైతులకు ఏవో ప్రీతమ్ కుమార్ సూచన



గరిడేపల్లి,సెప్టెంబర్ 23: మీడియా టుడే:
డిసెంబర్ 1, 2025 నుంచి ఆగస్టు 13, 2026 వరకు కొత్తగా భూమి పట్టాదారు పాస్‌పుస్తకా లు పొందిన రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ప్రీతమ్ కుమార్ సూచించారు.రైతుల సౌకర్యార్థం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫార్మర్ ఐడీ నమోదు కోసం ఆధార్ కార్డు,పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకుని సమీపంలోని రైతు వేదికలోని ఏఈఓలను లేదా మీ–సేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతులకు అందించే వివిధ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఫార్మర్ ఐడీ నమోదు కీలకమని ఏవో ప్రీతమ్ కుమార్ పేర్కొన్నారు.మండలంలోని అర్హులైన ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేలా ఏఈఓలు రైతులకు అవగాహన కల్పిస్తూ చర్యలు చేపడుతున్నారని తెలిపారు.రైతులందరూ సెప్టెంబర్ 30లోగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలు, వ్యవసాయ పథకాల ప్రయోజనాలను పొందాలని ఏవో ప్రీతమ్ కుమార్ కోరారు.

# పరమేశ్వర్ ప్రార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ఉడిమిల్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజగిరి పరమేశ్వర్ మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురై మృతి చెందిన. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట పట్టణంలో వారి ప్రార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

# మర్రికుంటలో రైతుల భాగస్వామ్యంతో గ్రామీణ విశ్లేషణ కార్యక్రమం

గరిడేపల్లి, సెప్టెంబర్ 23:
మీడియా టుడే:



గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి ఆధ్వర్యంలో కేటాయించబడిన మర్రికుంట గ్రామంలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలూరులోని సీహెచ్.ఎస్.డి. సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల స్వయంప్రతిపత్తి సంస్థకు చెందిన గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థులు సీహెచ్.తనుశ్రీ, పి. జ్యోతి, ఎస్.కె. హబీదా,సీహెచ్. కీర్తి, టి. తేజస్వి, డి. డైనా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామస్థుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో గ్రామంలోని వనరులు, వ్యవసాయ పరిస్థితులు, సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి అవకాశాలను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా విద్యార్థులు గ్రామస్థులతో చర్చించి వ్యవసాయం, సాగునీటి వనరులు, పంటల సాగు, పశుపోషణ మరియు గ్రామ వనరులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు.కార్యక్రమంలో సామాజిక పటం, వనరుల పటం, వెన్ చిత్రపటం, సమస్యల వృక్షం మరియు సమస్యల ప్రాధాన్యత క్రమీకరణ వంటి భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ పద్ధతులను ఉపయోగించారు. రైతులతో నిర్వహించిన చర్చల్లో పంటలను ఆశించే పురుగులు మరియు తెగుళ్లు, ఎరువుల వినియోగం, విద్యుత్ సమస్యలు, సాగునీటి కొరత, కూలీల కొరత, ఏకపంట సాగు, కోతుల వల్ల పంట నష్టం మరియు వాతావరణ పరిస్థితుల ప్రభావం వంటి ప్రధాన సమస్యలను గుర్తించారు.రైతులు తమ వ్యవసాయ సమస్యలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో పంచుకోగా, శాస్త్రవేత్తలు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ, పంటల నిర్వహణ మరియు వనరుల సమర్థ వినియోగంపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు, శాస్త్రవేత్తలు మరియు విద్యార్థుల మధ్య జ్ఞాన మార్పిడి జరిగింది. అలాగే విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయ పరిస్థితులు, రైతుల జీవన విధానం మరియు వారు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలపై ప్రత్యక్ష ప్రాయోగిక అవగాహన లభించింది.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డా. పి. అక్షిత్, సీహెచ్. నరేష్, డి. ఆదర్శ్, ఎన్. సుగంధి, మర్రికుంట గ్రామ సర్పంచ్ కర్ణం భద్రయ్య, గ్రామ కార్యదర్శి రామినేని వసుమతి, ఇతర గ్రామాల నుంచి వచ్చిన గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థులు, మర్రికుంట గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు: నిగడల రామలింగయ్య, మేకల రాంబాబు, సంధ్యల శ్రీనివాస్, శ్రీనివాస్, బల్లు లింగయ్య, రామినేని కృష్ణయ్య, కేత శ్రీనివాస్, నిగడల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, మాన్సింగ్, నిగడల రాంబాబు మరియు రామినేని ఉపేందర్.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ఒక వరం లాంటిది

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 23):



అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిది అని లబ్ధిదారులకు హార్దిక భరోసా కల్పిస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు

# వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ దంపతులు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 23 (మీడియా టుడే)
నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కేతావత్ తండాలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ దంపతులు వారి సొంత కేతవత్ తండాలో ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక సర్పంచ్ టపాస్ బాలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

## గణపయ్య లడ్డూకు భక్తుల్లో ఎంతో ప్రత్యేకత....... మాజీ ఎమ్మెల్యే బొల్లం..

## క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ లడ్డూ వేలం పాటలో రూ.1,31,116లకు దక్కించుకున్న వ్యాపారి గౌని ఉకలాద్రి..



కోదాడ, సెప్టెంబర్ 23 (మీడియా టుడే)–:
గణేష్ ఉత్సవాలను క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ గత 35 ఏళ్ళు గా ఐక్యత తో భక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధ వారం కోదాడ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్తక సంఘం వీధి లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన పూజలు, లడ్డూ పాట లో ఆయన మాట్లాడారు.గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కోదాడ పట్టణంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారనీ కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణపయ్య లడ్డూ ప్రసాదం వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గట్ల కోటేశ్వరరావు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో వ్యాపారి గౌని ఉకలాద్రి రూ.1,31,116లకు లడ్డూను దక్కించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉకలాద్రి కుటుంబ సభ్యులకు లడ్డూ అందజేసి అభినందించారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్వపల్లి హను మంత రావు, కార్యదర్శి గడ్డం రామ్ బాబు,ఉపాధ్యక్షుడు చాప గోవిందరావు, సహాయ కార్య దర్శి ఓరుగంటి శ్రీనివాస్,కోశాధికారి సముద్రాల బద్రీష్, అసోసియేషన్ సభ్యులు పర్వతాలు, రఘు, మధు,సురేందర్, బొడ్ల నాగేశ్వరావు, గట్ల కోటేశ్వరరావు, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీం,అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# 21వ వార్డు శ్రీమన్నారాయణ కాలనీలో ఘనంగా గణేష్ నిమజ్జనం



కోదాడ, సెప్టెంబర్ 23 (మీడియా టుడే)–:
21వ వార్డు శ్రీమన్నారాయణ కాలనీలో గణేష్ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా యువత, మహిళలు, చిన్నారులు ఉల్లాసంగా, ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. భక్తిగీతాలు, నృత్యాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోబచ్చు సైదారావు, వి శ్రీనివాస్ రెడ్డి,, విశ్వనాదుల సతీష్,ఎం రంగారావు శ్రీనివాసరావు,మల్లం రమేష్, వేమూరి సతీష్,, మార్కపుడి రామకృష్ణ,బాదే రామలింగయ్య, చల్లా ప్రవీణ్,ఆవుల శివప్రసాద్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎల్ కాలనీలో వినాయక లడ్డూ వేలం.. రూ.50 వేలతో రికార్డు

అమీన్‌పూర్ ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 23 :



అమీన్‌పూర్ మండలంలోని ఎన్ఎస్ఎల్ కాలనీలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు 37వ సంవత్సరానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో తొలిసారిగా రూ.50 వేల రికార్డు ధర నమోదైంది. వేలం పాటలో దారా ఈశ్వర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు రూ.50 వేలకు వినాయక లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు దారా ఈశ్వర్‌రావు కుటుంబ సభ్యులను అభినందించారు. ఎన్ఎస్ఎల్ కాలనీలో 37 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాలకు స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## - నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

భద్రాచలం,సెప్టెంబర్23(మీడియా టుడే):



భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. బుధవారం రాత్రి గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మజ్జనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు అధికారుల సూచనలు, పోలీసుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సబ్ కలెక్టర్ సూచించారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలు, బాణాసంచా వినియోగం నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, మత సామరస్యంతో జరిగేలా భక్తులు, ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తుల భూముల్లో అనుమతి లేకుండా దేవతల విగ్రహాల ఏర్పాటు

## అక్కన్నపేట ఎస్సై సిహెచ్. ప్రశాంత్ కుమార్



ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూముల్లో యజమానుల అనుమతి లేకుండా దేవతల విగ్రహాలు ఏర్పాటు చేయడం చట్టవ్యతిరేక చర్యలకు దారితీస్తుందని అక్కన్నపేట ఎస్సై సిహెచ్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామానికి చెందిన మెడబోయిన రాజయ్యకు సంబంధించిన భూమిలో, ఆ భూమితో సంబంధం లేని కొందరు వ్యక్తులు దేవతల విగ్రహాలు ఏర్పాటు చేసిన ఘటనపై ఉప సర్పంచ్ అనబోయిన ధనుంజయ్‌తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ప్రైవేట్ భూముల్లో యజమానుల అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు, విగ్రహాల ఏర్పాటు లేదా ఇతర కార్యకలాపాలు చేపట్టరాదని, భూ వివాదాలు ఉంటే చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# చలో భువనగిరిని విజయవంతం చేయాలి

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, మండల అధ్యక్షుడు వల్లేపు శ్రీనివాస్ పిలుపు...



ఖానాపూర్ మండలం సెప్టెంబరు 23, మీడియా టుడే.
తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న భువనగిరిలో నిర్వహించనున్న 'చలో భువనగిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల అధ్యక్షుడు వల్లేపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం ఖానాపూర్‌లో సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొని, రాష్ట్ర సాధనలో తమవంతు పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు భువనగిరిలో నిర్వహించనున్న 'చలో భువనగిరి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి ఖానాపూర్ మండలంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మలిదశ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి తరలివెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు, ఉద్యమకారుల భాగస్వామ్యం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.సమావేశంలో సంఘం జిల్లా నాయకులు రామసాయం ఉపేందర్‌రెడ్డి, కందికట్ల జయ, భూస అశోక్, కోరే సుధాకర్, పోతురాజు కట్టయ్య, వీరమల్ల రాములు, జాటోత్ బాలు, గణేష్, బుస కుమార్, మండల ప్రతినిధులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతితో నెంటూర్ గ్రామం భక్తికి ఆదర్శం

## సాంప్రదాయ పరిరక్షణకు నెంటూర్ ముందడుగు

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



గజ్వేల్ సెప్టెంబర్ మీడియా టూ డే
పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి యేడు మట్టి గణపతిని ప్రతిష్ఠిస్తున్న నెంటూర్ గ్రామాన్ని శ్రీరామకోటి భక్త సమాజం గుర్తించింది.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గ్రామ భక్తులను బుధవారం ఘనంగా సన్మానించి సీతారాముల చిత్రపటాన్ని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ భజనలతో సంస్కృతి సంప్రదాయ పరిరక్షణ చేస్తూ నెంటూర్ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా 100 మంది బాల భక్తులను భజనల్లో భాగస్వాములను చేయడం ద్వారా రేపటి తరానికి భక్తి, సంస్కారాలను అందించడం అభినందనీయమన్నారు. హంగూ ఆర్భాటాలకు దూరంగా రామ రామా అంటూ భక్తి గీతాలతో గణనాథుడిని ఊరేగించడం నెంటూర్ ప్రత్యేకత అన్నారు. రామకోటి రామరాజు సేవలు అమోఘం అని దేవాలయం వారు ఘనంగా సన్మానించ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి.




చివ్వెంల, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):
రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలు, వివిధ ప్రయోజనాలను సులభంగా పొందేందుకు అగ్రిస్టాక్––రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం చివ్వెంల మండలంలోని జయరాంగుడి తండా, ఐలాపురం గ్రామాల్లో రైతు రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ప్రత్యేక రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా వరి, పత్తి, మొక్కజొన్న, కంది తదితర పంటల కొనుగోళ్లతో పాటు ఎఫ్ ఎఫ్ ఎస్ (ఖీఋఎవషశీతీఎ టశీతీ ఖీవతీఅశ్రీఅఓవతీ ఘఖ్శ్రీవం) యాప్ ద్వారా ఎరువుల కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, సేవలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు కూడా రైతు రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుందని వివరించారు.ఇప్పటివరకు రైతు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారి, సమీప మీ–సేవ కేంద్రం లేదా సి ఎస్ సి లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు.రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు అగ్రి స్టాక్ లింక్‌లో ఆధార్ నంబర్ నమోదు చేసి తమ రైతు రిజిస్ట్రేషన్ నంబర్‌ను తెలుసుకోవచ్చున్నారు. చివ్వెంల మండలంలోని రైతులందరూ రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ప్రభుత్వ వ్యవసాయ సేవలు, ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీశైలం, శైలజ, మానస, సరిత, జయరాంగుడి తండా సర్పంచ్ బానోతు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రమణతో పాటు రైతులు హరిచంద్రు, రాంబాబు, హన్మ, వీరస్వామి, మోతిలాల్, గోడ్డేటి శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి -విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలి**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కే. కిరణ్మయి -రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**




**యాచారం, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కే. కిరణ్మయి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా యాచారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, రోగులకు అందుతున్న సౌకర్యాలు, సిబ్బంది హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, డ్యూటీ డాక్టర్లు, ఇతర సిబ్బంది వివరాలపై ఆమె ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది తమ విధులకు క్రమం తప్పకుండా హాజరై, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన వైద్యం, సలహాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**విద్యార్థులతో కలిసి పాఠాలు విన్న అదనపు కలెక్టర్**

అనంతరం యాచారం ప్రభుత్వ పాఠశాలను అదనపు కలెక్టర్ డాక్టర్ కే. కిరణ్మయి పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 5వ తరగతి తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను స్వయంగా విన్నారు.విద్యార్థుల చదువు తీరును తెలుసుకునేందుకు వారితో నేరుగా మాట్లాడిన ఆమె పలు ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఉన్న అవగాహనను తెలుసుకోవడంతో పాటు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు సాగేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలల్లో ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు.

## తానూర్ గ్రామంలో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం



**?తానూర్, సెప్టెంబర్ 23**
): మండల కేంద్రమైన తానూర్ గ్రామంలో బుధవారం గణనాథుల నిమజ్జన ఉత్సవం భక్తిశ్రద్ధలు, పండుగ వాతావరణంలో వైభవంగా జరిగింది, ?ముందుగా గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,లడ్డూ ప్రసాదం వేలం పాట అనంతరం శోభాయాత్రను భక్తిప్రపత్తులతో ప్రారంభించారు,ట్రాక్టర్ ట్రాలీలలో గణనాథుల విగ్రహాలను ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించారు,డిజే శబ్దాలు, డప్పు వాయిద్యాల మధ్య యువకుల సాంస్కృతిక నృత్యాలు, ప్రదర్శనలతో శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది,ఊరేగింపు అనంతరం సమీపంలోని చెరువులో స్వామివారికి వీడ్కోలు పలుకుతూ విగ్రహాలను నిమజ్జనం చేశారు.

**భారీ పోలీస్ బందోబస్తు...**

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముధోల్ సీఐ ఆధ్వర్యంలో తానూర్ ఎస్సై షేక్ జుబేర్ గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు, శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగంధ -మాధవరావు పటేల్, ఆలయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు, వివిధ గణేష్ మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## పబ్బతి లింగయ్య మరణం కల్లుగీత కార్మికులకు తీరని లోటు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 23:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామం ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు సిపిఎం పార్టీ నాయకుడు కామ్రేడ్ పబ్బతి లింగయ్య అనారోగ్యంతో మరణించినందువలన అంత్యక్రియలకు హాజరైన కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య,కార్యదర్శి బాలగోని జయరాములు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ పబ్బతి లింగయ్య మరణించడం కల్లుగీత కార్మికులకు తీరని లోటు లింగయ్య ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయడం వాటిని పరిష్కరించే వరకు అధికారులను నిలదీయడం ప్రజలతో అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడిన నాయకుడు అతని ఆశయాలు సాధించడం కోసం కల్లుగీత కార్మిక సోదరులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగుల్ల అచ్చాలు, గాజుల ఆంజనేయులు, రాచకొండ వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి బావండ్ల పల్లి బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్,గుడుగుంట్ల బుచ్చి రాములు,మండల కమిటీ సభ్యులు పబ్బతి జాంగిర్,బైరు రమేష్, పబ్బు శేఖర్,ఎర్ర కాటమయ్య,జితేందర్, తూర్పునూరు,శ్రీనివాస్, తాటిపాముల నవీన్, అంతటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కండేయ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య,పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి, పవర్లూమ్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండిపైన నిమజ్జనానికి తరలిన వినాయకుడు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నందు బుధవారం రోజున వినాయకుడు ఎడ్ల బండిపైన నిమజ్జనానికి తరలి వెళ్ళుచున్నాడు. ఈ వినాయకుడిని గమనించిన బిజెపి నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యవసాయానికి అనుకూలంగా పరిస్థితులు నెలకొనేలా చూడాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడికి ప్రార్థించిన : సర్పంచ్**



**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):**
జగదేవ్‌పూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా బుధవారం కవిత లోలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవిత లోలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు.వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో బస్వాపూర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

## హైదర్‌నగర్‌లో ఘనంగా వినాయక పూజలు.. అన్నదాన కార్యక్రమం



**హైదర్‌నగర్, సెప్టెంబర్ 23 (మీడియా టుడే ప్రతినిధి)**
హైదర్‌నగర్ డివిజన్‌లో లేబర్ సెల్ డివిజన్ అధ్యక్షులు ఫయాజ్ ఆహ్వానం మేరకు వినాయక మండపాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కావూరి ప్రసాద్, మహ్మద్ గౌస్, మహేష్, అశోక్ యాదవ్, మోహన్ రెడ్డి, రాజేష్, మాణిక్యం, కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి ఇత్తడి చెమ్మలు



**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి అమెరికాలో నివాసం ఉంటున్న వారణాసి కావ్య రమేష్ రూ. 45 వేల విలువైన రెండు జతల ఇత్తడి చెమ్మలను దీపారాధన కోసం బహుకరించారు. బుర్ర గణేష్ మిత్రుల ద్వారా వాటిని ఆలయానికి అందజేశారు. గతంలోనూ రూ. 10,116 విరాళంగా అందించారు. దాత కుటుంబ సభ్యులకు స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆకాంక్షించారు.

## విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా జీవించాలి వాకిటి పద్మ అనంత రెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 23**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విగ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల కళ్ళల్లో ఆనందం నిండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ గౌరవాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి కవిత, ఉపాధ్యక్షులు కొవ్వాకుల సాయి జ్యోతి, ప్రధాన కార్యదర్శి రచ్చ సునీత శ్రీనివాస్, కోశాధికారి మారోజు శాంత పోషణ చారి, సభ్యులు ఎడ్ల నవీన్ రెడ్డి, బత్తిని పాండు, జెల్ల నరేందర్ పద్మ, చిందం మురళి నీరజ, కౌకుంట్ల బాల్ రెడ్డి, పసునూరి ప్రభాకర్, ఎలిమినేటి సుధాకర్, బుర్ర నరసింహ, చిందం సత్యనారాయణ, రావుల సంజీవరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):**



అక్టోబర్ 9న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండల కేంద్రాల్లోని అంబేద్కర్ చౌరస్తాలు, అంబేద్కర్ విగ్రహాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి పల్నాటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్, జిల్లా ఈసీ మెంబర్ కంబాలపల్లి శాంత, ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి వంగల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గడుసు ప్రవీణ్ , మస్కు శ్రీను, చెరుకూరి కరుణాకర్,మహేందర్ కొండ్రు రఘుపతి, చెక్క సతీష్,గడం రాజు పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలలో మక్తల్ విద్యార్థుల నృత్య కళా ప్రదర్శన



**మక్తల్ ప్రతినిది,సెప్టెంబర్ 23, మీడియా టుడే**
శ్రీ వెంకటాదిపతి దివ్య క్షేత్రం తిరుమల సన్నిది లో మక్తల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రదాన ఆకర్షణగా నిలిచింది అని ఆద్య నృత్యాలయ అకాడమి వ్యవస్తాపకులు హరతి గోపాలాచారి తెలిపారు.బుధవారము మక్తల్ ఆద్య నృత్యాలయ వ్యవస్తపకురాలు హరతి గోపాలాచారి మీడియా కు తెలుపుతు ఈనెల 21,22 న తిరుమలలో జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాలలో మక్తల్ ప్రబుత్వ కళాశాల విద్యార్తులు మతురి, బంజారా వ0టి నృత్య కళాప్రదర్శన ఇచ్చారు అని, ఫైన్ ఆర్ట్స్కల్చర్ అకాడమి, శ్రీ స్వస్తిక్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్తాపకులు రమేష్ మాస్టర్ నృత్యకళా విద్యార్థినులు తిరుమల లో ప్రదర్శన చెసారు అని తెలిపారు. ఈ కార్యక్రమశీ లో రాజేశ్వరి, ఇందుప్రియ, మేగనా,కావేరి, నందిని, భవానీ, పవిత్ర, శ్రావణి, నవనీత, జయశ్రీ విద్యారినులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో లేగదూడ మృతి

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారి సమీనా...**

**బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్న సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేశం..**

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23**



చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మొలుగురి రవీందర్ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద గల షెడ్డులో కట్టేసిన లేగదూడపై బుధవారం తెల్లవారు జామున హైనా దాడి చేసి హతమార్చిందని బాధిత రైతు రవీందర్ రోధిస్తూ తెలిపారు. రోజువారీలాగే వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డులో లేగదూడను కట్టేసినారు తెల్లవారుజామున వచ్చి చూసేసరికి హైనా దూడను హతమార్చి అక్కడి నుండి పరారవుతూ కనిపించిందని విలపించారు.కళ్లముందే ఏడాదిన్నర వయసున్న లేగదూడ ప్రాణాలు కోల్పోవడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరుగా రోధించారు.మృతి చెందిన లేగదూడ విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ ఘటనపై రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు, పశువైద్యాధికారికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమీనా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, పరిసరాలను పాదముద్రలను పరిశీలించారు. నష్టపోయిన రైతు రవీందర్ ను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు. విషయం తెలుసుకున్న గాగిరెడ్డిపల్లె సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేశం బాధిత రైతు రవీందర్ ను పరామర్శించారు ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ హైనా దాడిలో లేగదూడను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.బాధితుడికి ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ భరోసా ఇచ్చారు. తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు రవీందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మాజీ సర్పంచ్

నారాయణఖేడ్: పారిశుద్ధ్య కార్మికుడు విధులకు హాజరుకాకపోవడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మాజీ సర్పంచ్ స్వయంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా మారి సేవలందించారు. ఈ ఘటన నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్ట గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో బాధ్యత తీసుకుని సేవ చేయడం పట్ల గ్రామస్తులు ఆయనను అభినందించారు.పారిశుద్ధ్య కార్మికులు విధులకు రాకపోయినా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్వయంగా రంగంలోకి దిగి సేవ చేయడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 23 న్యూస్**
: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై డిప్యూటీ సీఎంతో చర్చించినట్లు తెలిపారు.అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చించారు. డీసీసీ అధ్యక్షురాలిగా తనకు అవసరమైన సహకారం అందించాలని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కోరగా, డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లను కూడా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగడం, ప్రజా సవస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు.డీసీసీ అధ్యక్షురాలిగా నూతన బాధ్యతలు చేపట్టిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 23:



రాయికల్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పరిశీలించారు. నిమజ్జనానికి తరలివచ్చే గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో చేపడుతున్న పనులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, విద్యుత్ దీపాలు, రహదారి సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, పల్లికొండ గంగాధర్, కూనారపు మానస, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మహేష్, నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, సుధవేని మురళి, తోపారపు సురేష్, వేముల రాము, ఏఈ దీపక్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఫయాజ్, వినయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 23:



పోషకాహారం తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు అయిదవ అంగనవాడి కేంద్రంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. పోషకాలతో కూడిన ఆహార పదార్థాలతో గర్భిణీలకు బాలింతలకు మెరుగైన ఆరోగ్యము లభిస్తుందని చైర్మన్ కటకం రవీందర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో లభించే అన్ని సేవలు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, ఆరు నెలల నుండి మూడు సంవత్సరముల పిల్లలు అందరూ వినియోగపరచుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్, ఏఎన్ఎంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, తోపారపు ప్రశాంతి, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఏలిగేటి సుజాత, గంగ రాజేశ్వరి, మిట్టపల్లి పద్మ, దీకొండ రమాదేవి, ఏఎన్ఎం సరిత, ఆశ విజయ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## త్రికూటాలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 24:



రాయికల్ పట్టణంలోని త్రికూటాలయంలో ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. పర్యాటక రంగం ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. "డిజిటల్ ఎజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్నిర్మాణం" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## భారీ ధర పలికిన విద్యానగర్ గణేష్ లడ్డు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23,



కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్ లో గజానంద్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకల కోసం ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డు బుధవారం వేలం వేశారు. ఆద్యంతం ఉత్కంఠ గా సాగిన వేలంపాటలో అప్పిడి విష్ణు వర్ధన్ రెడ్డి 42 వేల 516 రూపాయలకు పాడి లడ్డు దక్కించుకున్నారు. గత 12 సంవత్సరాలుగా విద్యానగర్ గజానంద్ యూత్ సభ్యులు అత్యంత అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ ని ప్రతిష్ఠించి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకుంటూ వస్తున్నారు . ప్రతి సంవత్సరం లడ్డు వేలం పాట వేస్తున్నారు. అలాగే ఈసారి పది రూపాయల టికెట్ తో లక్కీ డ్రా నిర్వహించారు . ఇందులో భాగంగా మొదటి బహుమతి 32 ఇంచుల ఆండ్రాయిడ్ టీవీ మల్యాపూర్ కు చెందిన శ్రీరామ్ డ్రాలో గెలుపొందారు . రెండవ బహుమతి ఇండక్షన్ స్టవ్ చిన్నారి పసుపులేటి దివి డ్రాలో గెలుపొందింది. మూడో బహుమతి పెడస్టల్ ఫ్యాన్ అభిరామ్ డ్రాలో దక్కించుకున్నారు . అలాగే గజానంద్ యూత్ సభ్యుల కోసం నిర్వహించిన మరొక లడ్డును లడ్డన్న డ్రాలో గెలుపొందారు.

# ఎర్రవల్లి 325 సర్వేలో 60% పూర్తి

**154 ఎకరాల హద్దులు తేల్చిన రెవెన్యూ - మరో రెండు రోజుల్లో పూర్తి**

మార్కూక్ సెప్టెంబర్ 23 మీడియా టుడే



మార్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సర్వే నంబర్ 325లో గల 388.05 ఎకరాలపై రైతుల వారిగా చేపడుతున్న సమగ్ర భూ సర్వే ఆరవ రోజు బుధవారం కూడా కొనసాగింది. తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 325 సర్వేనెంబర్ చుట్టుకొలత మూడు రోజులు కొలిచారు. రైతుల వారిగా సోమవారం నుంచి ఈ సర్వే ప్రారంభమైంది. ఇందులో భాగంగా శనివారం 100 మందికి, సోమవారం 50 మంది రైతులకు మంగళవారం మరో 50 మందికి విడతల ప్రకారం నోటీసులు జారీ చేసి తమ భూముల హద్దులు చూపించాలని రెవెన్యూ శాఖ అధికారులు ఆదేశించారు. దీంతో రైతులు నోటీసులు వచ్చిన ప్రకారం ఉదయం నుంచే తమ పట్టాదార్ పాస్ పుస్తకాలు, నోటీసులు ఇతర రెవెన్యూ రికార్డులతో తమ భూముల వద్దకు చేరుకున్నారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవ్యా నాయక్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడిన సర్వే అధికారులు రైతులు చూపిస్తున్న హద్దుల ప్రకారం రెవెన్యూ రికార్డుల ప్రకారం కొలతలు చేపట్టి వివరాలను నమోదు చేశారు. బుధవారం రోజు నాటికి154 ఎకరాలు సుమారు 60 శాతం వరకు సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు.కొనసాగుతున్న సర్వే కార్యక్రమాన్ని మర్కూక్ తహసీల్దార్ సరిత పలుమార్లు సర్వే జరుగుతున్న తీరును, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కచ్చితమైన కొలతలతో పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను సూచించారు. బుధవారం రోజును మరికొందరి రైతులకు నోటీసులు జారీ చేయడంతో గురువారం రోజు కూడా సర్వే కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి తరలిన సందర్భంగా విగ్రహ దాత,సర్పంచ్‌కు ఘన సన్మానం

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 23



గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో భాగంగా నేడు నిమజ్జన కార్యక్రమానికి విగ్రహాన్ని తరలించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ధర్మవాహిని ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వినాయక విగ్రహ దాత బొజ వాసుదేవ రెడ్డి, గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డిలను ధర్మవాహిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మవాహిని నిర్వాహకులు, భక్తులు,గ్రామస్తులు పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# కేపీహెచ్‌బీలో నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణం

## మాజీ కార్పొరేటర్ పీఏ పేరుతో బెదిరిస్తున్నారంటున్న స్థానికులు





కెపిహెచ్బి కాలనీ, సెప్టెంబర్ 23 (మీడియా టుడే ప్రతినిధి) ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీల్లో ఒకటిగా పేరొందిన కేపీహెచ్‌బీ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్-5లోని పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న గల్లీలోని ఈడబ్ల్యూఎస్ హౌస్ నంబర్ 1292 వద్ద కేవలం 66 గజాల స్థలంలో స్టిల్ట్+2 అంతస్తులకు అనుమతి తీసుకుని, స్టిల్ట్+6 అంతస్తులతో పాటు పెంట్‌హౌస్ నిర్మిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా డొమెస్టిక్ పర్మిషన్‌తో కమర్షియల్‌గా హాస్టల్ భవనం నిర్మిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. భారీ నిర్మాణం కారణంగా రోడ్డు, డ్రైనేజ్, నీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణం వెనక మాజీ కార్పొరేటర్ పీఏగా చెప్పుకుంటున్న వ్యక్తి ఉన్నారని, తనకు ఉన్న పలుకుబడిని ఉపయోగిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి వివరణ తెలియాల్సి ఉంది.

**డీమాలిషన్ తర్వాత కూడా కొనసాగుతున్న నిర్మాణం?**

సదరు భవనంపై గతంలో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని కొంతమేర డీమాలిషన్ చేసినప్పటికీ, అనంతరం మళ్లీ నిర్మాణ పనులు కొనసాగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం భవన నిర్మాణం దాదాపు పూర్తయి రంగులు వేసే దశకు చేరుకుందని వారు పేర్కొంటున్నారు. గతంలో అధికారులు చర్యలు తీసుకున్న భవనంలో మళ్లీ నిర్మాణ పనులు ఎలా కొనసాగాయనే అంశంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నిర్మాణానికి అనుమతులు ఏమిటి? ప్రస్తుతం నిర్మించిన అంతస్తులకు అనుమతి ఉందా? గతంలో తీసుకున్న చర్యల అనంతరం మళ్లీ నిర్మాణం ఎలా కొనసాగింది? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని పలుమార్లు మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఏసీబీ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందా లేదా అనే విషయాన్ని అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం ఉన్నట్లు అధికారుల తనిఖీలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు, ప్రస్తుతం ఉన్న అంతస్తులు, పెంట్‌హౌస్ నిర్మాణం, భవన వినియోగం, హాస్టల్ నిర్వహణకు సంబంధించిన అనుమతులను పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణంపై అధికారుల మౌనం**

భారీ అక్రమ నిర్మాణంపై సంబంధిత మున్సిపల్ అధికారులను వివరణ కోరగా, మున్సిపల్ డీసీ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, ఏసీబీ అధికారులు తదితరులు స్పందించలేదని తెలుస్తోంది. నిర్మాణంపై ఫిర్యాదులు, ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుంచి స్పష్టమైన వివరణ రావాల్సి ఉంది.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళల కోలాటం



సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట



మూటపెల్లిలో పల్లకిలో వినాయకుని నిమజ్జన శోభాయాత్ర

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 23:


రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో బుధవారం వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నిమజ్జన కార్యక్రమంలో వర్షం కురుస్తున్నప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణనాథులను నిమజ్జనానికి తరలించారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలోని గణపతి లడ్డును వేలంపాటలో 13000 రూపాయలకు వాసం చక్రధర్ దక్కించుకున్నారు. సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలోని గణపతి లడ్డును వేలంపాటలో 29516 రూపాయలకు ఎద్దండి భూమారెడ్డి పద్మ దంపతులు కైవసం చేసుకున్నారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 60 మంది మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ప్రత్యేకంగా కోలాటాలు ఆడుతూ నిమజ్జన వేడుకల్లో సందడి చేశారు.

మూటపెల్లి శివాజీ యూత్ సభ్యులు పల్లకిలో వినాయకుని శోభాయాత్రతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గణపతి పాటలు ఆలపిస్తూ యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పులు, వాయిద్యాల నడుమ సాగిన నిమజ్జన ఊరేగింపు ఆకట్టుకుంది.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు.. రూ.లక్ష జరిమానా

పరిగి మీడియా టుడే సెప్టెంబర్ 23:-

పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.1,00,000 జరిమానా విధిస్తూ వికారాబాద్ గౌరవ × అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి శ్రీ ప్రదీప్ నాయక్ గారు 23.09.2026న తీర్పు వెలువరించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. పరిగి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన బ్యాగరి కమల (35) ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, భర్త మృతి చెందడంతో తన కుమార్తెతో కలిసి నివాసం ఉంటోంది. అదే గ్రామానికి చెందిన రావులగళ్ల దేవదాసు అలియాస్ దాసు (36)తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అయితే కొన్ని కారణాల వల్ల గత మూడేళ్లుగా తన ఇంటికి రావద్దని కమల నిందితుడిని హెచ్చరించింది. అయినప్పటికీ దేవదాసు తరచూ మద్యం సేవించి ఆమె ఇంటికి వచ్చి గొడవపడేవాడని కేసు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో 12.09.2016 రాత్రి నిందితుడు మద్యం మత్తులో కమల ఇంటికి వెళ్లి ఆమెతో మరోసారి గొడవకు దిగాడు. అనంతరం కక్ష పెంచుకున్న దేవదాసు కమల శరీరంపై కిరోసిన్ పోసి అగ్గిపుల్లతో నిప్పంటించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మంటలు అంటుకున్న కమల గట్టిగా కేకలు వేస్తూ నిందితుడి పైపు పరిగెత్తడంతో దేవదాసుకు కూడా మంటలు అంటుకుని గాయాలయ్యాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కమలను చికిత్స నిమిత్తం మొదట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కమల 14.09.2016న మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించిన కేసు రికార్డుల్లో కమలకు నిప్పంటించిన ఘటన, ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం, అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందిన వివరాలు నమోదు చేయబడ్డాయి. ఈ ఘటనపై పరిగి పోలీస్ స్టేషన్‌లో జీ.టీ.సీ. 216/2016, u/o 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సంఘటనకు సంబంధించిన సాక్షుల వాంగ్మూలాలు, వైద్యపరమైన ఆధారాలు, సంఘటనకు సంబంధించిన వస్తువులు, ఇతర కీలక సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు. కేసు ఛార్జిషీట్‌లో నిందితుడిగా రావులగళ్ల దేవదాసు, తండ్రి మొగులయ్య, వయసు 36 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, చిట్యాల్ గ్రామం, పరిగి మండలం అని నమోదు చేశారు. ఈ కేసులో, నాగేష్, ఎస్సై, పరిగి పోలీస్ స్టేషన్ మరియు ప్ర. ప్రసాద్, ఎస్సై దర్యాప్తు అధికారులుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం పరిగి సర్కిల్ ఎస్సై శ్రీ కొండల్ రెడ్డి, పరిగి సీఐ శ్రీ డి. మోహన్ కృష్ణ, ఎస్సై కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలో సహకరించారు. కేసు ప్రాసిక్యూషన్ మరియు ట్రయల్ ప్రక్రియలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మేరాజ్ ఫిర్దౌస్,హెచ్.సి. జగన్మోహన్ రెడ్డి, 10038, ఐఇు, పరిగి పోలీస్ స్టేషన్, హెచ్ సి. రాజేష్, 99104, అలాగే 14 కానిస్టేబుల్ కోర్టు డ్యూటీ అధికారులు



నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించిన న్యాయస్థానం రావులగళ్ల దేవదాసుకు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు, నాణ్యమైన సాక్ష్యాల సేకరణ, పటిష్టమైన ఆధారాల సమర్పణ, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం ద్వారా నిందితులకు చట్టపరమైన శిక్ష పడేలా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ప్రతి కేసులో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించి, న్యాయస్థానంలో నేరం రుజువయ్యే విధంగా కేసు దర్యాప్తును పూర్తి చేయాలని సూచించారు. ఈ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన దర్యాప్తు అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు అభినందించారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 23): అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాల కారణంగా మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు, పశువులను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను టీజీఎస్పీడీసీఎల్ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. బొల్లవేపల్లి గ్రామానికి చెందిన దివంగత కత్రావత్ సాములు కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఆయన భార్య కత్రావత్ బిక్కికి అందజేశారు.పశువుల అమ్రాబాద్ మండలం మన్ననూర్‌కు చెందిన మేడమోని సురేష్కు రూ.40,000. అచ్చంపేట



పట్టణానికి చెందిన గుండాల సైదులుకు రూ.40,000.బ్రాహ్మణపల్లికి చెందిన గోగు శ్రీనివాసులుకు రూ.40,000. రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూవిద్యుత్ ప్రమాదాల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాలు
## పద్మశాలి వినాయక సంఘం అన్న అన్నదానం

**మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 23**



సైదాపూర్ మండల కేంద్రంలోని వెనుకేపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా పద్మశాలి వినాయక సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరికీ సుఖసంతోషాలు మహిళల చేత సామాజిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి చెద్దలతో నిర్వహించారు ఉదయం ప్రత్యేక అలంకరణ చేసి వేద పండితులతో మంత్రోత్సవాలను నడుమ మహిళలు కుంకుమ అర్చనతో పాల్గొన్నారు. గణపతి మండపం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తైన మహిళలు భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. నవరాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా భక్తి భావాన్ని మహిళల్లో ఆత్మీయత చైతన్యానికి పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్ణయిస్తామని తెలిపారు అనంతరం పాల్గొన్న మహిళలు తీర్థ ప్రసాదాలతో కుంకుమ పసుపు అందజేశారు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న ప్రసాదరణకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలు ఆధ్యాత్మికత భక్తి శ్రద్ధలతోపాటు ప్రజల మధ్యఐక్యత, సోదరభావాన్నిపెంపొందించేలా నిర్వహించుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజ మరియు అన్నప్రసాదరణకార్యక్రమాలను నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తుదారుల వివరాల పరిశీలన

**చౌడాపూర్ మీడియా టుడే సెప్టెంబర్ 23:**



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకంలో భాగంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు కలిసి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, వారి అర్హతలను సర్వే ద్వారా నిర్ధారించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అర్హత ఉన్నప్పటికీ ఏ ఒక్కరూ పింఛన్‌కు దూరం కాకుండా పూర్తి స్థాయిలో వివరాలను పరిశీలించాలని, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం అందేలా చూడాలని నాయకులు సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి రాము, చౌడాపూర్ అధ్యక్షులు గోపాల్, గ్రామ సర్పంచ్ రజిత నర్సింహులు, బీసీ సెల్ అధ్యక్షులు మన్యం, పీఏసీఎస్ డైరెక్టర్ చెన్నయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, గ్రామ నాయకులు శశిధర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, కె. నారాయణ, సుధాకర్, కర్నే అంజనేయులు, కుమ్మరి అంజి, కె. శ్రీను, గోరింక వెంకట్రాములు, కె. మహేష్, పాండు, రాములు, మల్లయ్య, సోషల్ మీడియా నరేంద్ర, కర్నే చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని నాయకులు తెలిపారు.

## సకాలంలో ఋణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి : పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**



రైతులు, వ్యాపారులు తీసుకున్న పంట రుణాలు, ఇతర రుణాలు సకాలంలో వడ్డీలు చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తోడ్పడాలని పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో 51వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదేవిధంగా లింగరాజుపల్లి గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంకును నెలరోజుల్లోపు ప్రారంభిస్తామని తెలిపారు. సర్వేపల్లి గ్రామంలో 8000 మెట్రి టన్నుల ధాన్యం నిల్వకు గోదాం నిర్మించడానికి 5 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. డైరెక్టర్లు అందరూ తమ తమ గ్రామాల్లోని రుణాలు తీసుకున్న వారిని రుణాలు చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, సీఈఓ యాస కిరణ్ రెడ్డి, డైరెక్టర్లు పోతగాని మల్లేశం గౌడ్, శ్రీరాముల భావనరుషి, హరిబాబు, భాషబోయిన సత్యనారాయణ, జెట్ట ధనుంజయ, బిసు వెంకటయ్య, బాలయ్య, నర్సింహా, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, సర్పంచ్లు సోలిపురం యల్లా రెడ్డి, ఆంజయ్య, శ్రీనివాస్, అఖిల పక్ష నాయకులు కందటి అనంత రెడ్డి, దిగోజు నర్సింహా చారి, ముద్దసాని సిద్దులు గౌడ్, కట్టేకోల హన్మంత్ గౌడ్, కందటి దశరథ రెడ్డి, సత్తి రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి ఆత్మకూరు(ఎం)ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, దొంతరబోయిన భాస్కర్, ఎండీ యూసుఫ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బండ వద్ద సిసి రోడ్ పనుల ప్రారంభం మంత్రి పొన్నం ప్రభాకర్

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 23**



సైదాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ బండ వద్ద రూ.20 లక్షల విబిజీ రాంజీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచి మునిగంటి సప్న-సంతోష్ శంకుస్థాపన చేశారు. ప్రజల ఇబ్బందుల దృష్ట మంజూరు అయిన ఈ పనుల నాణ్యత ప్రయాణాలతో త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి, ఉపసర్పంచి నవీన్ కుమార్, గుండారపు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు నాయకులు, గ్రామ వార్డు సభ్యులు అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా**

సైదాపూర్ మండల కేంద్రంలోని దుద్దెనపల్లి, సోమవారం, సైదాపూర్ గ్రామాల నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇటీవల మృతిచెందిన పలుపూరి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనుగొని రవీందర్, మొలుగురి వసంత, కష్టకాలంలో ఉన్న ఆయా కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందాని, అవసరమైన అన్ని విధానాల సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దొంగతనం చేసిన కేసులో నిందితునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

**ఎస్ఐ సిరిసిల్ల అశోక్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో : మీడియా టుడే , సెప్టెంబర్ 23 :**



ద్విచక్ర వాహనం దొంగతనం చేసిన కేసులో నిందితునికి రెండు సం. జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల రెండవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి గడ్డం మేఘన బుధవారం తీర్పు వెల్లడించినట్లు తంగళ్ళపల్లి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు నిందితుని వివరాలు ఇలా వున్నాయి తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామం శివారులో గల నయారా పెట్రోల్ దగ్గర లో గల పౌల్ట్రీ ఫామ్ యజమాని జిందం రాజకుమార్ తేదీ.30 జూన్ 2025 రోజున తన పౌల్ట్రీ ఫామ్ ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీ జరిగిందని తంగళ్ళపల్లి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనంను దొంగతనం చేసిన ఇల్లంతకుంట గ్రామానికి చెందిన దుర్మిట్ల నరేష్ ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. విచారణ అనంతరం అప్పటి ఎస్ఐ ఉపేంద్ర చారి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ కేసు వాదించగా, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ. శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఆడేపు దేవేందర్ సాక్షులను ప్రవేశ పెట్టారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితుడు దుర్మిట్ల నరేష్ కి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# నిమజ్జన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

## సద్దుల చెరువు వద్ద గణేష్ నిమజ్జనాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహ, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి



**సూర్యాపేట, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):**

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద జరుగుతున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియను జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ బుధవారం పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షించారు. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన మూడు క్రేన్ల వద్ద కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నిమజ్జన ప్రాంగణంలోని సభా వేదిక వద్ద నుంచి భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అందరి సహకారంతో శాంతియుతంగా ముగించుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం వచ్చే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు, ఇతర శాఖల అధికారులకు సహకరించాలని, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 325 సర్వే నంబర్ భూ వివాదం రోజురోజుకూ కలకలం

**పాస్ బుక్ లు ఉన్నా మా భూములు లాక్కుంటున్నారు**

**ధరణి పాస్ పుస్తకాలు ఉన్నా నోటీసులు లేకుండా సర్వే - శివారు వెంకటాపురం రైతుల ఆగ్రహం**

**సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి - అడిషనల్ కలెక్టర్ కు రైతుల వినతి**



**మర్కూక్ సెప్టెంబర్ 23 మీడియా టుడే**

మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామం 325 సర్వే నంబర్ భూ వివాదం రోజురోజుకూ కలకలం రేపుతోంది. అధికారులు తమకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రకారం సర్వే చేయకుండా, వేరే సర్వే నంబర్ పేరుతో వచ్చి తమ భూములు కొలుస్తున్నారంటూ శివారు వెంకటాపురం గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు , మర్కూక్ ఐటీసీ కార్యాలయంలోని ఎమ్మార్వో సరితకు వినతి పత్రం అందజేశారు. ఐటీసీ కార్యాలయం వద్ద వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,మాకు సర్వే నంబర్లు 35, 41, 85, 88, 77, 100 లలో అధికారికంగా ధరణి పాస్ పుస్తకాలు, అంతకుముందు ఇందిరమ్మ పట్టాలు ఉన్నాయి. మేము దశాబ్దాలుగా అదే భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నాం. కానీ అధికారులు ఎర్రవల్లికి చెందిన 325 సర్వే నంబర్ తో మా భూములకు సంబంధం ముడిపెట్టి, ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా వచ్చి సర్వే చేస్తున్నారని ఆరోపించారు. గుర్రాల సూరయ్య, దర్శనాల చంద్రయ్య, కుమార్ వంటి రైతులకు ధరణి పాస్ పుస్తకాలు ఉన్నా కూడా అధికారులు పట్టించుకోకుండా తమను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, సర్వేను అడ్డుకుని నిరసన తెలిపామని రైతులు చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం, రికార్డుల వ్యత్యాసం వల్లే తాము తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని, తమ సర్వే నంబర్లను తీసుకెళ్లి 325లో కలిపేయడం వల్ల తమ భూములను కోల్పోవాల్సి వస్తోందని వారు వాపోయారు. 325 సర్వే నంబర్ తో మాకు సంబంధం లేదు. మాకు అధికారులే 41 సర్వే నంబర్ పాస్ పుస్తకాలు ఇచ్చారు. మేము 41లోనే సాగు చేస్తున్నాం. ఇప్పుడు వచ్చి మమ్మల్ని వెళ్లగొట్టి కొలుస్తామంటే ఎలా?" అని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, రికార్డుల ప్రకారం సర్వే చేయించి, తమ శివారు హద్దులు నిర్ధారించి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# కల్వరాల గ్రామ పంచాయితీలో డాక్టర్ బ్యాగరి సరిత ఆధ్వర్యంలో యూనాని మెడికల్ క్యాంప్

## ముఖ్య అతిధిగా హాజరైన వీపనగండ్ల ఎస్సై నరేష్. కుమార్

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 23):**

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ తాలూకా కల్వరాల గ్రామపంచాయతీ లో డాక్టర్ బేగరి సరిత ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విపనగండ్ల ఎస్సై నరేష్ కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ , గ్రామ ఉప సర్పంచ్ తడకల రంగమ్మ వెంకటయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగరాజు హాజరయ్యారు. 11 వ అంతర్జాతీయ ఆయుర్వేదిక దినోత్సవం సందర్భంగా వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో బుధవారం కల్వరాల గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రభుత్వ యునాని వైద్యాధికారి డాక్టర్ బ్యాగరీ సరిత గారి ఆధ్వర్యంలో భారీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ యునాని ఆయుర్వేదిక్ మందులను ప్రజలు నిర్భయంగా వాడాలని, సూచించారు. అలాగే జిల్లా టూరిజం ఆఫీసర్ కల్వరాల నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ ఆయుర్వేదిక్, యునాని మందుల వల్ల వచ్చే మంచి ఫలితాల గురించి వచ్చిన ప్రజలకు వివరించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అల్వార్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వెటర్ని డాక్టర్ మధు గార్లు కూడా మాట్లాడుతూ ప్రజలు ఆయుర్వేదిక్, యునాని మందుల వాడడం వల్ల వచ్చే లాభాలను వివరించి కల్వరాల గ్రామ ప్రజలకు చేస్తున్న సేవ



గురించి కల్వరాల గ్రామ ఆయుష్ యునాని వైద్య అధికారి డాక్టర్ బ్యాగరి సరితని అభినందించి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, పోచమోని ఆంజనేయులు, భరత్ చారి, దండుగల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,వెటర్నిరి డాక్టర్ మధుసూదన్, కల్వరాల పాఠశాలప్రధానోపాధ్యాయుడు అల్వారు శ్రీనివాస్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు జితేందర్ , నిరంజన్, కదుకుంట్ల ఫార్మసిస్ట్ కొండా రవి కుమార్, యోగ ఇన్స్ట్రక్టర్స్ ఇర్ఫాన్ , జ్యోతి, అంజనమ్మ , శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్ హత్య-దోపిడీ కేసును ఛేదించిన పటాన్ చెరు పోలీసులు ముగ్గురు నిందితులు అరెస్ట్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 23 :**

పటాన్‌చెరు పోలీసులు క్యాబ్ డ్రైవర్‌ను హత్య చేసి, అతని కారును తీసుకెళ్లిన హత్య-దోపిడీ కేసును ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం...ఈ నెల 11వ తేదీన ఉదయం సుమారు 04:00 గంటలకు, సంగారెడ్డి వైపు వెళ్లే చీఎ-65 రహదారిపై రుద్రారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జి (=ాదీ ) సమీపంలో క్యాబ్ డ్రైవర్ నెలమర్రి రాజశేఖర్ హత్యకు గురయ్యారు. మృతుడు ౧+ 09 ౧ 4759 నంబర్ గల కారును నడుపుతున్నాడు. సెప్టెంబర్ 10/11 తేదీల మధ్య రాత్రి సమయంలో, నిందితులు సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయం, ౫ా రోడ్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్ బస్ స్టాప్ వద్ద ముంబైకి వెళ్లాలని చెప్పి మృతుడి క్యాబ్‌ను అద్దెకు తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. రుద్రారం గ్రామ శివారుకు చేరుకున్న అనంతరం, నిందితులు మృతుడిపై దాడి చేసి, టవల్‌తో గొంతు బిగించి హత్య చేసి, మృతదేహాన్ని నిర్మాణంలో ఉన్న =ాదీ సమీపంలో పడేసినట్లు వివరించారు. అనంతరం నిందితులు మృతుడి కారులో ముంబై వైపు పారిపోయారన్నారు. కోహీర్ సమీపంలో వాహనంలో యాంత్రిక సమస్య ఏర్పడటంతో, గోల్డెన్ ధాబా సమీపంలో కారును వదిలిపెట్టి, అక్కడి నుండి జహీరాబాద్ వైపు వెళ్లారన్నారు. ఇంతకుముందే మృతుడు అదృశ్యమైన విషయమై బేగంపేట్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదయిందన్నారు. పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు సందర్భంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్ర వాసి ఘోడకే రాహుల్ (28), మహారాష్ట్ర వాసి సూరజ్ శశికాంత్ తావడే (29), మహారాష్ట్ర వాసి బాంబ్లే రాజు రామచంద్ర (33) నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేశారు. మహారాష్ట్ర వాసి మయూర్ రాజేంద్ర దివేకర్, ఢిల్లీ వాసి శివ శంకర్ శర్మ ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. ఐదుగురు నిందితులు సికింద్రాబాద్‌లో పరిచయం ఏర్పరచుకొని, ఒక క్యాబ్‌ను అద్దెకు తీసుకొని, డ్రైవర్‌ను హత్య చేసి, కారును తీసుకెళ్లి ముంబైకి వెళ్లి బంగారు దుకాణాల్లో దొంగతనాలు చేయాలని పథకం రూపొందించినట్లు తెలిపారు. నేరాలకు పాల్పడిన అనంతరం కారును విక్రయించాలని కూడా వారు ఉద్దేశించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఆ పథకంలో భాగంగా, నిందితులు మృతుడి క్యాబ్‌ను అద్దెకు తీసుకొని చీఎ-65 వైపు తీసుకెళ్లారు. రుద్రారం సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో క్యాబ్ డ్రైవర్‌ను హత్య చేసి, మృతదేహాన్ని అక్కడ పడేసి, కారులో ముంబై వైపు పారిపోయారు. కోహీర్ సమీపంలో కారు యాంత్రిక సమస్యకు గురికావడంతో, వాహనాన్ని అక్కడ వదిలిపెట్టి జహీరాబాద్ వైపు వెళ్లారు. పటాన్‌చెరు పోలీసు బృందం అందుబాటులో ఉన్న ఆధారాలను అభివృద్ధి చేసి, మృతుడి కదలికలు, వాహనం అనుమానితుల కదలికలపై కేంద్రీకృత దర్యాప్తు చేపట్టిందన్నారు. దర్యాప్తులో వదిలివేయబడిన కారును, ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఘోడకే రాహుల్, సూరజ్ శశికాంత్ తావడే, బాంబ్లే రాజు రామచంద్రలను అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. మయూర్ రాజేంద్ర దివేకర్, శివ శంకర్ శర్మ పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోఅరెస్ట్ చేసామని తెలిపారు. ఈ మొత్తం ఆపరేషన్ శేరిలింగంపల్లి జోన్ ఙజూ జఎ శ్రీనివాస్, =జ పురం డివిజన్ పర్యవేక్షణలో ాజూ జన్ శ్రీనివాస్, , ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీ.రవీందర్, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణేశ నవరాత్రి వేడుకలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 23:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రథమ పూజ్యుడైన విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. గణేశ నవరాత్రి వేడుకలు మన సాంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకలుగా నిలుస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, స్నేహభావాలను పెంపొందించే వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు హిందూ బంధువులను ఏకతాటిపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్వదినమని పేర్కొన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపైకి



తీసుకువచ్చే ప్రత్యేకత గణేశ నవరాత్రి వేడుకలకు ఉందన్నారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, గణేశ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. గణేశ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత గణేశ మండపాల ద్వారా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి, శ్రేయస్సుతో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు, భక్తులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ విమానాశ్రయానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 23**



గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుముల్ల ఎల్ల స్వామి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పేరును పెట్టాలని కోరుచున్నాను. మహనీయులు అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసి భారతదేశంలో పుట్టిన నాటి నుండి మరణించే వరకు ప్రతి ఒక్కరు స్వేచ్ఛ హక్కుల తో పాటు విద్యా ఉద్యోగ ఆరోగ్య కార్మిక మహిళా హక్కు రిజర్వేషన్ రాజకీయ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన మహనీయులు ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా సేవలందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ వారి పోరాట ఉద్యమ స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ కల నెరవేరిందని రాజ్యాంగంలో వారు వారి పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నామని స్వపరిపాలన సాగిస్తున్నామని వరంగల్ విమానాశ్రయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని తెలియజేస్తున్నాను

## కిషన్‌గంజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 23**



హైదరాబాద్, కిషన్‌గంజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవ, దాతృత్వం కేవలం ఒక చర్య మాత్రమే కాదని, సమాజం పట్ల ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పేదలకు అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కిషన్‌గంజ్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ సేన నాయకులు హరి, సాయి, సంతోష్, నరేందర్ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి లడ్డూకు రూ.17.01 లక్షలు

**ఆరేళ్లుగా వేలంలో పాల్గొంటున్న మాచాపూర్ భక్తుడు సంగమేశ్వర్**



నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగామ గ్రామంలోని పంచలింగేశ్వర దేవస్థానంలో కొలువుదీరిన గణనాథుడి లడ్డూ వేలంపాటలో రికార్డు ధర పలికింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి తాలూకా మాచాపూర్ గ్రామానికి చెందిన రంగ సంగమేశ్వర్ అనే భక్తుడు రూ.17 లక్షల ఒక రూపాయికి లడ్డూను దక్కించుకున్నారు. గత ఆరేళ్లుగా గణనాథుడి లడ్డూ వేలంలో పాల్గొంటున్న సంగమేశ్వర్ వరుసగా లడ్డూను దక్కించుకుంటున్నారు. మొదటి ఏడాది రూ.50 వేలకు, రెండోసారి రూ.80 వేలకు, మూడోసారి రూ.1.50 లక్షలకు, నాలుగోసారి రూ.4.26 లక్షలకు, ఐదో ఏడాది రూ.2.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది ఏకంగా రూ.17.01 లక్షలు వెచ్చించి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గణనాథుడి లడ్డూను తీసుకున్నప్పటి నుంచి తన వ్యవసాయంతో పాటు వ్యాపారంలో కూడా కలిసివస్తోందని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఏడాది లడ్డూ వేలంలో పాల్గొంటున్నానని చెప్పారు. భారీ మొత్తానికి లడ్డూను దక్కించుకోవడంతో భక్తులు అభినందనలు తెలిపారు.

## గణనాధులకు స్వాగతం పలుకుతున్న విశ్వహిందూ పరిషత్

**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 23**



జగిత్యాల పట్టణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.. ఉత్సవాలకు ఊరేగింపుగా తరలివస్తున్న గణనదులకు స్వాగతం తెలుపుతు భక్తులకు మోమేమొంటో అందిస్తున్న గణేష్ ఉత్సవ సమితి సభ్యులు విశ్వహిందూ పరిషత్జిల్లా అధ్యక్షులు బొయిని పద్మాకర్, పట్టణ అధ్యక్షులు జిత్తవేని అరుణ్, రాములు, సీనియర్ నాయకులు ఏ సి ఎస్ రాజు, గట్టు సతీష్,బొనగిరి దేవయ్య, వొద్దినేని హరిచరన్ రావు, రగిల్ల సత్యనారాయణ , అంకర్ సుధాకర్, ఒళ్ళం మల్లేశం, గాజుల రాజేందర్, బోందుకురి శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, బిట్టు ,అమందు త్రిలోక్, బిట్టు, నిమిషకవి వంశీ, రాపర్తి రాజు, కొప్పు శుషీల్ , మదిషెట్టి మల్లేశం, గట్టిపెల్లి జ్ఞనేశ్వర్, పదం మహేందర్, బండి సత్యనారయణ, బైరి రాజేందర్, గదసు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి ఆర్వో వాటర్ ప్లాంట్

**కుబీర్ సెప్టెంబర్ 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



కుబీర్ మండలంలోని విద్యాభారతి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన ఆర్వో వాటర్ ప్యూరిఫైర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాల యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోందని, స్వచ్ఛమైన తాగునీరు విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. 'విద్యార్థుల ఆరోగ్యమే మా ప్రథమ బాధ్యత' అనే లక్ష్యంతో పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతన్న, లక్ష్మ మధుసూదన్, కొట్టే ప్రవీణ్, రాజు, సాయినాథ్, దేవేందర్, దేవకి, సరస్వతి, రాణి, శృతిక, పద్మ, నేహ, గంగావేణి, లక్ష్మి, కవిత, గంగామణి తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనం సందర్భంగా పులిహోర ప్రసాదం దానం

**నాంపల్లి ప్రవీణ్-సంతోష దంపతులకు అభ్యుదయ యూత్ క్లబ్ ఘన సత్కారం**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 23 (మీడియా టుడే న్యూస్)**



పట్టణంలోని సరోజినీదేవి రోడ్డులో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తుల కోసం నాంపల్లి ప్రవీణ్-సంతోష దంపతులు పులిహోర ప్రసాదాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. భక్తి భావంతో ప్రసాదాన్ని దానం చేసిన నాంపల్లి ప్రవీణ్--సంతోష దంపతులను అభ్యుదయ యూత్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు

## గణపతి నిమజ్జనంకి భద్రాచలం బయలుదేరిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు23(మీడియా టుడే):**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర ప్రత్యేక పూజలు చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు. అనంతరం భక్తులకు ప్రసాదం స్వీకరించిన తరువాత గణపతి నిమజ్జనం చేసేందుకు భద్రాచలం బ్యాండ్ మేళంతో డాన్సులతో బయలు దేరిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ గణపతి నవరాత్రులు ఘనంగా పూజలు చేసి భక్తి శ్రద్ధలతో నియమ నిబంధనలు పాటించి పూజలు చేసి బుధవారం రోజు బ్యాండ్ మేళంతో నిమజ్జనంకి భద్రాచలానికి వెళ్తున్న సందర్భంగా ఆనందంగా ఉందనీ ఆ గణపతి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**మహబూబ్‌నగర్ ఫస్ట్' శిక్షణ కేంద్రంలో ఘనంగా గణపతి పూజలు.**

**హాజరైన ప్రభుత్వ విప్ యెన్నం సతీమణి లక్ష్మి ప్రసన్న.**

**ఆకట్టుకున్న కోలాటం నృత్యాలు.. భక్తిశ్రద్ధలతో అన్నదానం, నిమజ్జనం**



**మహబూబ్‌నగర్. సెప్టెంబర్23(మీడియా టుడే):** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని యువత, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో కూడిన లక్ష్య సాధనతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సతీమణి యెన్నం లక్ష్మి ప్రసన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' శిక్షణ కేంద్రంలో ప్రతిష్ఠించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ఆమెకు సంస్థ నిర్వాహకులు, అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా, ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, స్వామి వారి సన్నిధిలో కూర్చుని అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పుష్పార్చనలు, శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే ఆదిదేవుడైన గణనాథుని ఆశీస్సులతో మహబూబ్‌నగర్ నియోజ కవర్గ ప్రజలం దరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు. విద్యార్థినులు, శిక్షకులతో కలిసి ఆమె స్వయంగా కోలాటం ఆడి అందరిలో నూతనోత్సాహాన్ని నింపారు. అనంతరం గణనాథుడిని( మట్టి విగ్రహాన్ని) శిక్షణ పొందుతున్న విద్యార్థులు నృత్యాలు, బాజాభజంత్రీలు, కోలాహలం నడుమ మేళతాళాలతో ఊరేగించి మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో చక్రస్నానం తో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, సంస్థ ఇన్‌చార్జి నిజలింగప్ప, అనిల్, శిక్షకులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# లడ్డూ వేలంలో రూ.3.47 లక్షల రికార్డు..

- అంగరంగ వైభవంగా శోభాయాత్ర..
- రూ.3.47 లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న కంచర్ల శ్రీనివాస్.
- చాంబర్ ఆఫ్ కామర్స్ లడ్డూ వేలంలో రూ.16 వేలకు భవాని ఎలక్ట్రికల్స్
- లక్కీ డ్రాలో 'బీఆర్ఎస్ పార్టీ' పేరుతో తీసుకున్న టికెట్‌కు లడ్డూ



**మణుగూరు,సెప్టెంబర్23(మీడియా టుడే):** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మణుగూరు పట్టణంలో బుధవారం సందడి నెలకొంది. వివిధ గణేష్ మండపాల వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలు ఆసక్తికరంగా సాగగా,స్వామివారి శోభాయాత్రలు అంగరంగ వైభవంగా జరిగాయి.మణుగూరు బంగారు వెండి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో స్వామివారి లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలంపాటలో నీరజా జువెలరీ అధినేత కంచర్ల శ్రీనివాస్ రూ.3,47,116లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ జువెలరీ అధినేత దుగ్గి సతీష్, కంచర్ల శ్రీనివాస్ మధ్య వేలం హోరాహోరీగా సాగగా చివరకు అత్యధిక ధర పలికిన కంచర్ల శ్రీనివాస్ లడ్డూను సొంతం చేసుకున్నారు.అలాగే పట్టణ ప్రధాన సెంటర్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ మణుగూరు ఆధ్వర్యంలో నిర్వహించిన 47వ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలం పాట ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంలో భవాని ఎలక్ట్రికల్స్ నిర్వాహకులు రూ.16 వేలకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మరో లడ్డూ లక్కీ డ్రా ఆసక్తికరంగా మారింది. పద్మగూడెం గ్రామానికి చెందిన పరాల రవి కొనుగోలు చేసిన ఐదు టికెట్లలో ఒకదానిపై 'బీఆర్ఎస్ పార్టీ' అని రాసి డ్రాలో వేయగా, అదే టికెట్‌కు లడ్డూ దక్కింది. దీంతో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పరాల రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, ఆవుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బంగారు వెండి వర్తక సంఘం సభ్యులు, వ్యాపారులు, వివిధ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర...

**పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ...**

**నిమజ్జనం ఉత్సవంలో ట్రాన్స్ జెండర్ ల సేవలు.. ఐదు శాఖల సమన్వయం...**

**బందోబస్తు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ..**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 23** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో జగిత్యాల జిల్లాలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నిమజ్జనానికి తరలివస్తున్న భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జగిత్యాల పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. అయితే ఈసారి జగిత్యాల పోలీస్ శాఖ వినూత్నంగా 17 మంది ట్రాన్స్‌జెండర్లను కూడా బందోబస్తు విధుల్లో భాగస్వాములను చేసింది. నిమజ్జన కార్యక్రమంలో భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ వారు పోలీసులతో కలిసి విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది కూడా ట్రాన్స్‌జెండర్లు బందోబస్తు విధుల్లో అద్భుతంగా సేవలందించారని పోలీస్ అధికారులు తెలిపారు. తమను సమాజంలో చిన్నచూపు చూసేవారు సైతం ఆశ్చర్యపడేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ.. ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించారని పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి బందోబస్తు విధుల్లో అవకాశం కల్పించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌కు ట్రాన్స్‌జెండర్లు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖ తమకు ఇచ్చిన ఈ గౌరవం, బాధ్యత మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని వారు తెలిపారు. జగిత్యాల పోలీసుల వినూత్న బందోబస్తు.. ట్రాన్స్‌జెండర్ల ప్రత్యేక భాగస్వామ్యంపై మరిన్ని వివరాలు మా ప్రతినిధి ప్రవీణ్ కుమార్ మాక్ లైవ్ లో అందిస్తారు..

# న్యాయవాదుల డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలి

**రామన్నపేట కోర్టులో న్యాయవాదుల నిరసన**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 23:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదుల సంక్షేమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి.మజీద్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదులకు ప్రస్తుతం అమలులో ఉన్న డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదులకు రూ.5 లక్షల వైద్య సహాయం అందించాలని,జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాల పాటు నెలకు రూ.10,000 స్టైపెండ్ అందించాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య,నోముల స్వామి,తాటిపాముల కిరణ్ కుమార్, శంకర్, అంకం నరేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# బెంబర్‌లో చిరుత పంజా ఆవు దూడ బలి

- అర్ధరాత్రి పశువుల కొట్టంపై దాడి.పాదముద్రలతో చిరుతగా నిర్ధారణ. - ఘటనాస్థలిలో రెండు కెమెరాలు ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులు
- అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులకు సూచన

**తానూర్ సెప్టెంబర్ 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

తానూర్ మండలం బెంబర్ గ్రామంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. గ్రామ శివారులోని పశువుల కొట్టంలో అర్ధరాత్రి ప్రవేశించిన చిరుత ఆవు దూడపై దాడి చేసి చంపిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.గ్రామానికి చెందిన చుక్కబోట్ల లక్ష్మీబాయి సాయినాథ్ కి చెందిన పశువుల కొట్టంలో ఈ ఘటన చోటుచేసుకుంది. యజమాని ప్రతిరోజూ పశువుల కొట్టంలోనే నిద్రిస్తుంటారు. అయితే గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఉండటంతో మంగళవారం రాత్రి ఇంటికి వచ్చి ఉన్నారు. ఇదే సమయంలో అర్ధరాత్రి సమయంలో కొట్టంలో ఉన్న రెండు ఆవులు, ఒక దూడలో ఆవులు కొట్టం నుంచి తాళ్లు తెంచుకుని ఇంటివైపు రావడంతో కుటుంబ సభ్యులు గమనించలేదు.

**ఉదయం వెలుగులోకి ..**

బుధవారం ఉదయం పశువులు ఇంటివద్దకు రావడాన్ని గమనించిన లక్ష్మీబాయి సాయినాథ్.. అవి కొట్టం నుంచి ఎందుకు వచ్చాయో తెలుసుకునేందుకు పశువుల కొట్టం వద్దకు వెళ్లారు. అక్కడ ఆవు దూడ మృతి చెంది ఉండటాన్ని చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఘటనాస్థలికి చేరుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్థులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

**పాదముద్రలతో నిర్ధారణ**

సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతిచెందిన ఆవు దూడను పరిశీలించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించగా చిరుత పులి పాదముద్రలు కనిపించడంతో చిరుత దాడి చేసి ఆవు దూడను చంపినట్లు అధికారులు నిర్ధారించారు. అనంతరం చిరుత వెళ్లిన ఆనవాళ్లను పరిశీలించగా పక్కనే ఉన్న అటవీ ప్రాంతం వైపు వెళ్లినట్లు గుర్తించారు.

**కెమెరాలతో నిఘా**



చిరుత కదలికలను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు పశువుల కొట్టం పరిసర ప్రాంతంలో రెండు కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. చిరుత మళ్లీ గ్రామ శివారులోకి వస్తుందా, ఏ ప్రాంతంలో సంచరిస్తుందో తెలుసుకునేందుకు కెమెరా దృశ్యాలను పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులకు కీలక సూచనలు చిరుత సంచారం నేపథ్యంలో గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా పశువులను రాత్రివేళల్లో బయట కట్టకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచాలని తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో గ్రామ శివారు ప్రాంతాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి పరిహారం చిరుత దాడిలో ఆవు దూడను కోల్పోయిన యజమానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందించే చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఘటనతో బెంబర్ గ్రామ ప్రజలు అప్రమత్తమయ్యారు. చిరుతను గుర్తించి దాని కదలికలపై నిఘా పెట్టేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నలుగురు అరెస్ట్

- భారతీయ న్యాయ సంహిత, పోక్సో చట్టం కింద కేసు నమోదు
- మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం
- గర్భస్రావానికి సంబంధించి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడి

**మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 23:**



మైనర్ బాలికపై లైంగిక దాడి, అనంతరం గర్భధారణ, గర్భస్రావానికి సంబంధించిన ఘటనపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసులో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. కొండ జయసింహ రెడ్డి, కొట్టపల్లి నరేష్, వుయ్యాల శ్రీనివాస్ గౌడ్, భూక్య రవిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచేందుకు, అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా బాలిక గర్భస్రావానికి సంబంధించి నిందితులు ఓ ప్రథమ చికిత్స కేంద్రాన్ని సంప్రదించినట్లు, అనంతరం మధ్యవర్తుల ద్వారా మెడిపల్లిలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, సంబంధిత డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 23:రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మరియు యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ నుస్రత్ మాట్లాడుతూ.. ఆయుర్వేదం మన పురాతన సంపద అని,ఆయుర్వేదాన్ని, యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని వివరించారు. ఆయుర్వేద మందులు ప్రకృతి సిద్ధంగా తయారవుతాయని,వీటివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు.యోగా ఇన్‌స్ట్రక్టర్ సైదులు యోగాసనాలు,ప్రాణాయామం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆసనాలు వేసి చూపించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఓ ప్రవీణ్ తో పాటు సిబ్బంది మరియు పలువురు పేషెంట్లు పాల్గొన్నారు.

## అరూర్ వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వాకిటి పద్మ అనంత రెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 23**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ యూత్ కు 5,000/- రూపాయల చందాను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జాడ నవీన్, ఆవుల స్వామి, వార్డు సభ్యులు క్యాదరి మనిషా నరేష్, బి. రాజు, మాజీ వార్డు సభ్యులు బత్తిని నగేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి చిలకమర్రి నరసింహా చారి, శ్రీనివాస్, తుమ్మల మురళి, ఆముద శ్రావణ్, క్యాదరి రాజు, బత్తిని సతీష్, ఆముద సాయిబాబా, చిలకమర్రి నరసింహ చారి, కొడితల లక్ష్మయ్య, బుర్ర శ్రీకర్, బత్తిని కర్ణ గౌడ్, జాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో చంద్రశేఖర్‌రెడ్డికి ఘన సన్మానం



నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిని అంబేద్కర్ పూలే సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ రహీం నేతృత్వంలో శాలువా కప్పి, భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.చంద్రశేఖర్‌రెడ్డి నియామకం దశాబ్దాల పార్టీ సేవకు దక్కిన గౌరవమని అబ్దుల్ రహీం అన్నారు. ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజం వస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైనొద్దీన్ ఖురేషి, ఎస్.నర్సింలు, గౌస్ చిస్తి, గణేష్, అస్లాం, మేత్రి దావీద్, బాల్కే రాందాస్, న్యాయవాది సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలకు పటిష్ట చర్యలు

**నిమజ్జనాలకు పటిష్ట చర్యలు**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు: మంత్రి పొన్నం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23 :**



వినాయక నిమజ్జనం సజావుగా సాగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వపరంగా అన్ని పటిష్టమైన చర్యలు తీసుకున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఎల్‌ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో గణేశ్ నిమజ్జనానికి ముందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులతో కలిసి పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం అన్ని జిల్లాల్లో జరుగుతున్న గణేష్ నిమజ్జనాలతో పాటు, ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిమజ్జనోత్సవాలకు కూడా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిమజ్జనోత్సవాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి కూడా ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందని, మండపాలకు ఉచిత విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించినట్లు మంత్రి వివరించారు. భక్తులు నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా సహకరించాలని కోరారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## వినాయక సన్నిధిలో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలం సీతారాం తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు



భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గణనాథుని మండపం వద్ద భక్తుల కోసం జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నప్పటికీ, ఆయన ఆదేశాల మేరకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గణనాథుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా జీఎంఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, సర్పంచ్ బాబు సింగ్, చంద్ర నాయక్, విశ్వనాథ్ జాదవ్ తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# ప్రజల కోసం పనిచేసిన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ప్రజా పోరాటాలే పబ్బతి లింగయ్యకు ఘన నివాళి**

**మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

**శోభనాద్రిపురంలో సీపీఎం సీనియర్ నాయకుడు పబ్బతి లింగయ్యకు ఘన నివాళి**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 23:రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండల శోభనాద్రిపురం గ్రామం ఉద్యమంలో ఐదు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం సాగించి,అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన సీపీఎం సీనియర్ నాయకుడు,రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.శోభనాద్రిపురం గ్రామంలో పబ్బతి లింగయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సంతాప సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ..ప్రజల కోసం పనిచేసిన కమ్యూనిస్టులు మరణించిన తర్వాత కూడా ప్రజల మధ్య చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. చిన్ననాటి నుంచి చివరి వరకు తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి,చేతబట్టిన ఎర్రజెండాను విడిచిపెట్టకుండా పబ్బతి లింగయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని తెలిపారు.గీత కార్మిక సంఘం నాయకుడిగా కల్లుగీత కార్మికులకు చెట్లు అందుబాటులో ఉండాలని,తాడిచెట్లపై పన్నును రద్దు చేయాలని, జీతగాళ్లు,కూలీలను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. రామన్నపేట మండలంలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాలను కదిలించిన నాయకుడు పబ్బతి లింగయ్య అని అన్నారు.ఆయన ఆశయాలు,స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**ప్రజా పోరాటాలే పబ్బతి లింగయ్యకు ఘన నివాళి**

మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమించడమే పబ్బతి లింగయ్యకు మనం అందించే ఘన నివాళి అన్నారు.ప్రజల పక్షాన నిరంతరం నిలిచిన లింగయ్య మరణం పార్టీకి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.గ్రామంలో అనేక ఆటుపోట్లు, నిర్బంధాలను ఎదుర్కొంటూ ధైర్యంగా ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు.అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలను తీర్చిదిద్ది,వారిని ప్రజా ప్రతినిధులుగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రామన్నపేట వైస్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మహానాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యను శోభనాద్రిపురం గ్రామానికి తీసుకొచ్చి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడంలో పబ్బతి లింగయ్య కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పబ్బతి లింగయ్య స్ఫూర్తితో ప్రజలను సమీకరించి ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**ఆటపాటలతో ప్రజానాట్యమండలి నివాళి**

ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలు, అమరవీరుల గీతాలతో పబ్బతి లింగయ్య అంతిమయాత్రలో పాల్గొని ఘన నివాళులర్పించారు. పాడె మోసిన జిల్లా నాయకత్వం,రామన్నపేట మండల కమ్యూనిస్టు ఉద్యమంలో పెద్దదిక్కుగా నిలిచి,అనేక మంది కార్యకర్తలను తీర్చిదిద్దిన పబ్బతి లింగయ్య పాడెను సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తదితర నాయకులు పాడె మోసి కడసారి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పైళ్ల ఆశయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,కల్లూరి మల్లేశం,చిట్యాల మాజీ జడ్పీటీసీ,గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పావునుగుళ్ల అచ్చాలు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాగిరి కిష్టయ్య, బొలగాని జయరాములు,జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి,వనం ఉపేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, కందుల హనుమంతు, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,నీల ఐలయ్య, ఎం.డి.రషీద్, బొడిగె రజిత,గోగు లింగస్వామి, ఉపసర్పంచ్ ముక్కామల మల్లేశం,పుట్టల ఉదయ్ కుమార్,కొమ్ము అంజయ్య, సంగి లింగస్వామి, బీంపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మెగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వైద్య శిబిరం

**మహబూబ్‌నగర్. సెప్టెంబర్23(మీడియాటుడే):**



మహబూబ్‌నగర్ జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శ్రీనివాస కాలనీలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో గల యోగా షెడ్‌లో మెగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వైద్య శిబిరం.ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్లు జి. సంతోష్, కె.మంజుల శ్రీశైలం ప్రారంభించారు. జిల్లా ఆయుష్ ప్రోగ్రామ్ మేనేజర్ డా. ఎం. సురేష్, ఆయుర్వేద ఎస్ఎంఒ డా. గీతా కాంచన్, హోమియో ఎస్ఎంఒ డా. రూత్ యునాని వైద్యురాలు డా. అమ్‌తుల్ హసీబ్ లు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా డా. గీతా కాంచన్ ఆయుర్వేద ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద, హోమియోపతి, యునాని మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఆయుష్ వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## సుందరగిరిలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**తాళ్లపల్లి మల్లవ్వ మృతి బాధాకరమన్న చాడ..**

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23 :**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్ళపెల్లి మల్లవ్వ ఇటీవల మృతి చెందడంతో వారి కుమారులైన మాజీ ఆలయ చైర్మన్ తాళ్లపల్లి రాజయ్య గౌడ్,సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీసింగిల్ విండో డైరెక్టర్ తాళ్ళపల్లి చిన్నచంద్రయ్యను వారి కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మల్లవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుమారులు చిన్న రాజయ్య చిన్న చంద్రయ్యలను చాడ ఓదార్చారు.మల్లవ్వ మృతి చెందడం అత్యంత బాధాకరమని,వారి కుటుంబానికి తీరని లోటని, ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి అందె స్వామి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి,ముద్రకోల రాజయ్య, సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి,గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, గౌడ యువజన సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య,అందె సంపత్,మండల నాయకులు శ్రీమూర్తి సాయిరెడ్డి,బాకం ఆంజనేయులు,అందె తిరుపతి,గంధం రాములు, నారాయణ,బుర్ర రాజయ్య, గిరబోయిన అంజయ్య, శ్రీనివాస్,కయ్యం వీరయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ పల్లి గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో అగ్నిప్రమాదం

**లక్ష్మిపల్లిలో సంపంగి ఈశ్వర్ కి ఆస్తి నష్టం**

**రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం అంచనా!**



**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 23**

చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన సంపంగి ఈశ్వర్ ఇంట్లోషార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ వైర్లలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లోని విద్యుత్ పరికరాలు, సామగ్రి దెబ్బతిన్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదంతో ఇంట్లో కూలరు, వాషింగ్ మిషన్. ఇంట్లో విలువైన వస్తువులు. ఎలక్ట్రానిక్ పరికరాలు, గోడలు, కరెంటు వైర్లు బోర్డులు మీటరు పైభాగం తదితర ప్రాంతాలు పొగతో నల్లగా మారి పూర్తిగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంట్లోని సామగ్రి, ఇతర ఆస్తులకు నష్టం వాటిల్లడంతో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. ప్రాణనష్టం తప్పినా.. భారీ ఆస్తి నష్టం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ఘటనతో సంపంగి ఈశ్వర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి ఘటనను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్‌లను

**మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 23 న్యూస్ :**



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై డిప్యూటీ సీఎంతో చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చించారు. డీసీసీ అధ్యక్షురాలిగా తనకు అవసరమైన సహకారం అందించాలని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కోరగా, డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లను కూడా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు.డీసీసీ అధ్యక్షురాలిగా నూతన బాధ్యతలు చేపట్టిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

## హైనా దాడిలో లేగదూడ మృతి..

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారి సమీనా**

**బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్న సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేశం**


**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 23 :**



చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మొలుగురి రవీందర్ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద గల షెడ్డులో కట్టేసిన లేగదూడపై బుధవారం తెల్లవారు జామున హైనా దాడి చేసి హతమార్చిందని బాధిత రైతు రవీందర్ రోధిస్తూ తెలిపారు. రోజువారీలాగే వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డులో లేగదూడను కట్టేసినారు తెల్లవారుజామున వచ్చి చూసేసరికి హైనా దూడను హతమార్చి అక్కడి నుండి పరారవుతూ కనిపించిందని విలపించారు.కళ్లముందే ఏడాదిన్నర వయసున్న లేగదూడ ప్రాణాలు కోల్పోవడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరుగా రోధించారు.మృతి చెందిన లేగదూడ విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ ఘటనపై రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు, పశు వైద్యాధికారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమీనా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, పరిసరాలను పాదముద్రలను పరిశీలించారు. నష్టపోయిన రైతు రవీందర్ ను ఆమె ఓదార్చి ధైర్యం చెప్పారు. విషయం తెలుసుకున్న గాగిరెడ్డిపల్లె సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేశం బాధిత రైతు రవీందర్ ను పరామర్శించారు ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ హైనా దాడిలో లేగదూడను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.బాధితుడికి ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ భరోసా ఇచ్చారు. తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు రవీందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తిరుమలలో మక్తల్ విద్యార్థుల నృత్య కళా ప్రదర్శన

**మక్తల్ ప్రతినిది,సెప్టెంబర్ 23, మీడియా టుడే :**



శ్రీ వెంకటాదిపతి దివ్య క్షేత్రం తిరుమల సన్నిది లో మక్తల్ ప్రబుత్వ కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రదాన ఆకర్షణగా నిలిచింది అని ఆద్య నృత్యాలయ అకాడమి వ్యవస్తాపకులు హరతి గోపాలాచారి తెలిపారు.బుధవారము మక్తల్ ఆద్య నృత్యాలయ వ్యవస్తపకురాలు హరతి గోపాలాచారి మీడియా కు తెలుపుతు ఈనెల 21,22 న తిరుమలలో జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాలలో మక్తల్ ప్రబుత్వ కళాశాల విద్యార్తులు మతురి, బంజారా వ0టి నృత్య కళాప్రదర్శన ఇచ్చారు అని, ఫైన్ ఆర్ట్సుల్చర్ అకాడమి, శ్రీ స్వస్తిక్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్తాపకులు రమేష్ మాస్టర్ నృత్యకళా విద్యార్థినులు తిరుమల లో ప్రదర్శన చెసారు అని తెలిపారు. ఈ కార్యక్రమశీ లో రాజేశ్వరి, ఇందుప్రియ, మేగనా,కావేరి, నందిని, భవానీ, పవిత్ర, శ్రావణి, నవనీత, జయశ్రీ విద్యారినులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (మీడియా టుడే):**



అక్టోబర్ 9న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండల కేంద్రాల్లోని అంబేద్కర్ చౌరస్తాలు, అంబేద్కర్ విగ్రహాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి పల్నాటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్, జిల్లా ఈసీ మెంబర్ కంబాలపల్లి శాంత, ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి వంగల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గడుసు ప్రవీణ్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.